SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

"ఆంధ్రపత్రిక" చందా రేట్లు

	ఏజంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
ఒక సంవత్సరం	38—00	46—00
ఆరు మాసాలు	19—00	23—00
మూడు మాసాలు	9—50	11—50
ఒక మాసం	3—25	3—85

ఆంధ్రపత్రిక

Regd. No. H. 304 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53. సంచిక 109

విజయవాడ, సోమవారం 18.7.1966 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 10 పైసలు

కె.రాజేశ్వరి.యన్.సేన్ & కంపెనీ
కలకత్తానించేతయారు చేయబడిన ప్రశస్తమైన
ఆశోకామృత
ప్రముఖులకు కొమరుగాణుకంటి
కె.రాజేశ్వరి.యన్.సేన్ & కంపెనీ
కలకత్తా।
ఆంధ్ర, మైసూరు రాష్ట్రములకు సోలే సేలింగ్ ఏజంట్సు
ఆక్సిట్రేడ్ ఏజన్సీస్
పి.బి.నెం-116 విజయవాడ।

సంజీవ రెడ్డివర్గానికి చెందిన మంత్రులు, శాసన సభ్యుల రాజీనామా సంకల్పం

శాఖల మార్పు విషయంలో ముఖ్యమంత్రి చర్యపట్ల నిరసన

రాజీనామా పత్రాలను కాంగ్రెసు అధ్యక్షునికి

అధికారవర్గం ప్రతినిధి వ్యాఖ్య

హైదరాబాద్, జూలై 17: రాజీనామా పత్రాలను కాంగ్రెసు అధ్యక్షుడికి పంపిస్తున్న మంత్రులు, కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రధానమంత్రికి కాక శాసనసభ కాంగ్రెసుపక్ష నాయకుడు, ముఖ్యమంత్రి అయిన శ్రీ కామరాజ్ నాగిరెడ్డికి తమ రాజీనామాలను అందజేయటం సరియైన పద్ధతి. మంత్రులు క్రమ శిక్షణను ఉల్లంఘించి వ్యవహరించేటట్లు ఒక అదృశ్యశాసనం చేస్తున్నది. లేకపోయినట్లయితే వారు క్రమమైన మార్గాన్ని వదలి వక్రమార్గాన్ని అవలంబించడానికి సాహసించేవారు కాదు." అని అధికారవర్గ ప్రతినిధి సంజీవరెడ్డి వర్గానికి చెందిన మంత్రుల రాజీనామా పత్రాలను గురించి వ్యాఖ్యానించారు.

కొందరు మంత్రులు కొన్ని నెలలుగా క్రమశిక్షణను ఉల్లంఘించి వ్యవహరించటం గమనించినవారికి ప్రోబ్బలంవల్లనో చేస్తున్నవి పనులు ప్రశాంతంగా జరుగుతున్న పరిపాలనలో కల్లోలం చేసి, క్రమ శిక్షణను ఉల్లంఘించేట్లు చేస్తున్నారనీ, ఇలా చేస్తున్న వారిలో ఉన్నతులు అధిష్ఠాన వర్గంవారు ప్రోత్సహించగలరని ఆశిస్తున్నామని కూడా ఆయన అన్నారు.

ఒక వేళ కనుక అధిష్ఠానవర్గం ఈ రాజీనామా ఇవ్వబోయేవారి రాజీనామాలను తిరస్కరించి ముఖ్యమంత్రి సలహా అడిగితే తప్పకుండా ఈ రాజీనామాలను ఆమోదించాలని వారు గట్టిగా చెప్పగలరనీ ఆయన తెలియజేశారు.

ముఖ్యమంత్రి రేపు ఢిల్లీ వెళ్లినప్పుడు, కాంగ్రెసు అధ్యక్షునకు, ప్రధానమంత్రికి కూడా ఈ విషయాలను తెలియజేయగలరు. ఇలాగు పంపబడ్డ మంత్రులు ఇప్పుడు హాయిగా తమ శిక్షణ ఉల్లంఘించి వ్యవహరించడానికి కారకులనీ, వారు బాధ్యతాయుత స్థానపదవులలో ఉంటూ ఇలా వ్యవహరించడం బాగా లేదనీ, ఈ విషయం అధిష్ఠానానికి తెలియజేయగలరనీ కూడా అన్నారు.

ప్రధానమంత్రికి పంపే యోచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్ జూలై 17:

ఆంధ్రలో కాంగ్రెసు ఐక్యతకు హానికరంగా ముఖ్యమంత్రి అనుసరిస్తున్న వైఖరికి విచారం వ్యక్తపరచేందుకుగాను శ్రీ సంజీవరెడ్డి వర్గానికి చెందిన పలువురు మంత్రులు, శాసనసభ్యులు తమ రాజీనామాలను కాంగ్రెసు అధ్యక్షునికి, ప్రధానమంత్రికి సమర్పించడానికి యోచిస్తున్నట్టు శ్రీ సంజీవరెడ్డి వర్గానికి చెందిన ఒక ప్రతినిధిద్వారా తెలుస్తున్నది

మంత్రివర్గంలోని తమ సహచరులశాఖలు పునర్విభజించడంలో ముఖ్యమంత్రి తొందరపాటు చర్య తీసుకొన్నారని, ముఖ్యమంత్రిని వ్యతిరేకిస్తున్న వర్గానికి సన్నిహితులైన వారికి ఇది విచారం కల్గించిందని ఆ ప్రతినిధి చెప్పారు.

కొన్ని శాఖలను తమ మంచి కొరకే ముఖ్యమంత్రి తీసుకొన్న చర్య వ్యక్తిగతంగా ఆయా మంత్రులకు ఎలాంటి బాధ కలిగించక పోయినా, ఈ చర్య వివేకవంతమైనది కాదని, ఇది కక్షను నూరిస్తున్నదన్న భావం వ్యక్తపరచినట్టున్నదని, ఆ ప్రతినిధి తెల్పారు. కే. వి. సి. రెడ్డి, శాసన సభా కాంగ్రెస్ పార్టీలోను అధిక సంఖ్యాకుల బలం సంపాదించుకోలేక ముఖ్యమంత్రి ఈ జెడరింపు వైఖరిని అనుసరించినట్లు కనిపిస్తోందని కూడా ఆయన చెప్పారు.

పలువురు మంత్రులు ఈ ఉదయం సాంప్రదాయిక వ్యవహార లమంత్రి శ్రీ పి. వి. జి. రాజు నివాస గృహంలో సమావేశమై ఈ పరిణామాలను గూర్చి చర్చించారని ఆ ప్రతినిధి తెల్పారు. ముఖ్యమంత్రి తీసుకున్న చర్యపట్ల ఆగ్రహం వ్యక్తమయినట్లు, ఎన్నికల సందు ఈ పరిణామాలవల్ల కలిగే సాధక బాధకాలను కాంగ్రెస్ అధ్యక్షుని దృష్టికి, ప్రధాన మంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని వారు నిర్ణయించుకొన్నట్లు కనిపిస్తోంది.

తమ అనుయాయుల మనోనిబ్బరం దెబ్బతింటున్న తరుణంలో దానిని బలపరచడానికి, ముఖ్యమంత్రి వారి అనుయాయులు తమను వ్యతిరేకిస్తున్న పి. సి. సి. సభ్యులను, శాసనసభ్యులను బాధించడానికి పాల్పడుతున్నారని ఈ ఉత్తర్వులు జారీచేశారనిపించేటట్లు ప్రాయపడ్డారు ఇందుకు ప్రత్యర్థివర్గం మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారని తెలియవచ్చింది.

—:o:—



కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, కాశామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ మద్రాసులో శుక్రవారం పి.డబ్ల్యు.డి. వాణిజ్య మండలి సమావేశంలో ప్రసంగించినప్పటి చిత్రం. మంత్రి కుడివైపున మండలి ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. ఎస్. మణి వున్నారు.

వియత్నాం శాంతి ప్రయత్నం ఫలిస్తేనే పదవి కొనసాగింపు

ఉథాంట్ అభిప్రాయం

సమితి కార్యాలయం, జూలై 17: వియత్నాంలో శాంతిసాధనకై వచ్చే కొన్ని వారాలలో తాము చేసే ప్రయత్నాల ఫలితంపైనే తాము సమితి కార్యదర్శిగా కొనసాగటమో లేదో ఉథాంట్ నిర్ణయించుకుంటారని పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

తమ పదవీ కొనసాగింపు సమస్యపై ఆగస్టువరకు ఆయన నిర్ణయం తీసుకోకుండా ఉండటానికి కారణం ఉన్నది. తాము త్వరలో రష్యాలో జరిపే పర్యటనవలన వియత్నాం సమస్యపై సోవియట్ నాయకుల భావాలు ఆయన తెలుసుకొనగలరు. తద్వారా తాము ఏమి చేయగలిగితే ఆయన నిర్ణయించుకోగలరట.

గత కొన్ని నెలలుగా ఉథాంట్ కొన్ని ముఖ్య సమస్యలలో సతమతమవుతున్నారు. అందులో ఒకటి వియత్నాం సమస్య. రెండవది కొన్ని దేశాలు సమితికి చెల్లించవలసిన బకాయిలు చెల్లించకపోవటం. కొన్నిదేశాలు ప్రపంచ సంస్థను నిర్లక్ష్యంచేసి స్వప్రయోజనాల దృష్టితో వ్యవహరించడం.

వియత్నాంలో శాంతి స్థాపనను సాధించలేకపోతే తాము సమితి ప్రధాన కార్యదర్శి పదవిలో కొనసాగటంవలన లాభం లేదని ఉథాంట్ భావిస్తున్నారట. కొన్ని సభ్యదేశాలు బకాయిలు చెల్లించకపోవటంచేత ప్రపంచ సంస్థ ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉంటుంది పునరుద్భవ యీ విషయంలో కూడా ఉథాంట్ పట్టుదలగా ఉన్నారట.

ప్రతిపక్షాల విమర్శలో మంచిని స్వీకరించాలి

ప్రజాస్వామిక ప్రభుత్వ కర్తవ్యంపై మాజీ ఆరికమంత్రి మొరార్జీ వివరణ

మద్రాసు, జూలై 17 : ప్రతి పక్షాల విమర్శను సమగ్రంగా పరిశీలించి, దేశ శ్రేయస్సు కోసం అందులో ఉన్న నిజాన్ని ఆమోదించటం ప్రజాస్వామిక ప్రభుత్వ విధ్యక్తధర్మమని కేంద్ర ప్రభుత్వ మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ జన్మదినోత్సవాలు సందర్భంగా తమిళనాడు కాంగ్రెసు సంఘం పాటిస్తున్న "ప్రజాస్వామిక సామ్యవాద" వారాన్ని పురస్కరించుకుని ఏర్పాటైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ దేశాయ్ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్యం, సామ్యవాదం అన్నవి ఒక దానిలో ఒకటి ఇమిడి ఉన్నాయనీ, వ్యక్తి స్వాతంత్ర్యాన్ని గౌరవించటం, మతస్వేచ్ఛ మతం ఇత్యాది విషయాలలో నిమిత్తం లేకుండా ప్రతివారికి సమానావకాశాలు లభించ జేయడానికి నిరంతరం కృషి చేయటం ప్రజాస్వామ్యం పరమార్థమనీ ఆయన వివరించారు.

తన సుఖం కోసం కాక పరుల సుఖం కోసం పాటుపడాలన్న సర్వోదయ సిద్ధాంతాన్ని ప్రతివ్యక్తి అనుసరించాలనీ, ఈ లక్ష్య సాధనకు సత్యాహింసల అవసరమనీ కూడా శ్రీ దేశాయ్ చెప్పారు.

ప్రజాస్వామిక సామ్యవాదంలో విశ్వాసం ఉంచి, ఇతరులు కూడా ఆ సిద్ధాంతాన్ని అనుసరించేట్లు చేయ వలసినందని కాంగ్రెసు వాదులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

—:o:—

కాపలావ్యక్తి జాగ్రత్త వల్ల తప్పిన రైలు ప్రమాదం

రైలులో సంజీవరెడ్డి కూడా ప్రయాణం చేస్తున్నారట

హైదరాబాద్, జూలై 17: రైల్వేలైను కాపలాకాసే వ్యక్తి, షాషాబాద్ రైల్వేస్టేషన్ మాస్టరు యొక్క విధ్యాపనవలన బెంగుళూరు సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు ఘోర ప్రమాదం తప్పిపోయింది.

ఆ ఎక్స్‌ప్రెస్‌లో కేంద్రరవాణామంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రయాణం చేస్తున్నారు. విశేషంగా కురిసిన వర్షాలవలన షాషాబాద్ స్టేషన్ అవుటర్ సిగ్నల్ వద్ద కొత్తగా కట్టిన వంతెన సమీపంలో 15 అడుగుల మేరకు రైల్వే పట్టాలు నీటిలో మునిగిపోయాయి.

రైలుపట్టాలు కాపలాకాసేవ్యక్తి యిది చూసి వెంటనే స్టేషన్‌మాస్టరుకు తెలియజేశాడు. ఆయన యీ ప్రమాదానికి వచ్చి పరిశీలన జరిపి రైలును స్టేషన్‌లో ఆపేశాడు. మామూలుగా యీ రైలు యిక్కడ ఆగదు.

సికిందరాబాద్‌నుండి రైల్వే యింజనీర్లు యిక్కడకు హుటాహుటిని వచ్చి రైల్వే పట్టాలను బాగు చేశారు. ఎనిమిదు గంటలు రైలుఆగిన తరువాత తిరిగి బయలు దేరింది.

పట్టాలు కాపలాదారు వ్యక్తి, స్టేషన్ మాస్టర్ల నిధానం కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రశంసించారు.

—:o:—

అస్సాం సరిహద్దుల్లో పాకిస్తానీల ప్రవేశం

షిల్లాంగ్, జూలై 17 : అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దుల్లో కోకోకొండల ప్రాంతములో 40 మంది పాకిస్తానీ భారత భూభాగంలోనికి చొరబడుతున్న సమయంలో భారత భద్రతాదళాలు వారిపై కాల్పులు చేసి తరిమివేశారనని అధికారికంగా తెలుస్తోంది. ఈ సంఘటన జూలై 14వ తేదీన జరిగింది.

అమెరికాపై ప్రతీకారానికి

ఉత్తర వియత్నాంలో సైన్యం సమాయత్తం

అధ్యక్షుడు హోచిమిన్ ప్రకటన

టోక్యో, జూలై 17:

ఉత్తర వియత్నాం అధ్యక్షుడు శ్రీ హోచిమిన్ నేడు హనోయ్ రేడియోలో ప్రసంగిస్తూ, తన సైన్యాన్ని పాక్షికంగా యుద్ధసన్నద్ధంచేస్తున్నట్లు ప్రకటించారు వియత్నాం యుద్ధం కొన్ని దశాబ్దాలపాటు జరుగవచ్చునని, దానివల్ల నగరాలలో కోటి భాగం నాశనం కావచ్చునని ఆయన జోస్యం చెప్పారు

మొదటి రిజర్వు దళం అధికారులతో మా ప్రజలను పాక్షికంగా యుద్ధ సన్నద్ధం చేయడానికి ఉద్దేశించిన ఒక శాసనాన్ని మంత్రివర్గ స్థాయిలో సంఘం ఆమోదించినదని ఆయన చెప్పారు.

ఇండోనేషియా జెనీవా ఒప్పందం 12 వ వార్షికోత్సవం సందర్భంలో అధ్యక్షుడు హోచిమిన్ మాట్లాడుతూ, అమెరికాను ప్రతిఘటించగలమని పునరుద్ఘాటించారు. కాని రాజీ విషయాన్ని గురించిగాని మధ్యవర్తిత్వాన్ని గురించిగాని ఆయన ఏమాత్రం ప్రస్తావించలేదు.

దక్షిణాదిలోని వీట్‌కాంగ్‌కు చేసినంత మద్దతు చేయగలమని ఆయన వాగ్దానం చేశారు.

హనోయ్, హైఫాంగ్‌లపై అమెరికా బాంబులు వేయడాన్ని, నిరాశతో తీసుకున్న చర్యగా ఆయన అభివర్ణించారు. ఇలా దాడులు జరపడంవల్ల ఉత్తర వియత్నాంను సంప్రతింపుకు ఒప్పించవచ్చునని అమెరికన్లు భావించారని ఆయన అన్నారు. "కాని ఒకే ఒక సంవత్సరం కాలంలో మా ప్రజలు 1200 అమెరికన్ విమానాలను నేలకూల్చారు." అని ఆయన తెలియజేశారు.

"అమెరికన్ సామ్రాజ్యవాదులు జరుపుతున్న ఈ విధ్వంస యుద్ధంలో విజయాన్ని సాధించేవరకు మేము పోరాటాన్ని సాగిస్తాము" అని ఆయన ప్రకటించారు.

"వియత్నాంలో యుద్ధాన్ని తీవ్రం చేయ

(మిగతా 3 వ పేజీలో)

ఖైదీల విషయంలో హనోయ్ వెబ్రరి

డీన్‌రస్క్ తీవ్ర హెచ్చరిక

వాషింగ్టన్, జూలై 17: యుద్ధ ఖైదీలుగా పట్టుబడిన అమెరికన్ పైలట్లపై హింసాయుత చర్యలు అమలు జరిపి, వారిని యుద్ధ నేరస్థులుగా విచారణ జరిపినచో తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుందని అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ రస్క్ వేడి ఉత్తర వియత్నాంను హెచ్చరించారు.

ప్రపంచంలో మిగిలిన చోట్ల ఖండించినట్లుగానే వీరినికూడా కూడాలని ఉత్తర వియత్నాంకు నచ్చచెప్పటానికి అమెరికా ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆ ఒక గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ రస్క్ అన్నారు.

వార్సా సంధి దేశాలు ఉత్తర వియత్నాంకు రాయబారులను పంపితే అది తీవ్ర విషయంగా పరిగణించబడుతుందని కూడా అమెరికా విదేశాంగమంత్రి పేర్కొన్నారు. వియత్నాం పరిస్థితితో జోక్యం చేసుకొనవలసిన అవసరం ఆ దేశాలకు లేదని తమ అభిప్రాయంగా ఆయన అన్నారు.

అమెరికన్ విమానాలు ఉత్తరవియత్నాంలోని యితర నగరాలపై కూడా బాంబులు వేయగలవా అని అడిగిన ప్రశ్నకు ఆయన సూటిగా సమాధానం చెప్పక "దక్షిణ వియత్నాంను బలప్రయోగంద్వారా స్వాధీనంచేసుకోవాలనే వారి ప్రయత్నాన్ని విఫలం చేయటానికి తగు చర్యలు తీసుకొంటాము" అని ప్రత్యుత్తరమిచ్చారు.

ప్రస్తుత పరిస్థితులలో వియత్నాం పోరాటంలో చైనా జోక్యం చేసుకొనదనే తమ అభిప్రాయాన్ని ఆయన పునరుద్ఘాటిస్తూ ఉత్తర వియత్నాంకు ఇతోధిక సహాయాన్ని మాత్రమే చైనా చేయగలదని అన్నారు.

సమితిలో కమ్యూనిస్టు చైనా సభ్యత్వం గురించిచెబుతూ నేషనలిస్టు చైనాకు సభ్యత్వం లేకుండా చేసే ప్రయత్నం జరుగుతుందని తాము అనుకొనటం లేదని అన్నారు.

—:o:—

వియత్నాం సమస్యపై జెనీవా చర్చల ప్రతిపాదన

వాస్తవ నిశ్చితి విమర్శ

మాస్కో, జూలై 17 : అమెరికన్ దళాలు తమ దురాక్రమణ చర్యలు ఒక పక్క కొనసాగిస్తూండగానే జెనీవాలో కొత్త సంభాషణలు కొనసాగించాలని కొందరు ప్రయత్నిస్తున్నారని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా నిశితంగా విమర్శించింది.

ఈ పత్రికలో ప్రముఖ వ్యాసకర్త జాకోవ్ ఒక వ్యాఖ్యానం వ్రాస్తూ అమెరికాదళాలు వియత్నాంలో జరుపుతున్న దురాక్రమణ వరకువారికి ఆయుధాలతోనే సమాధానంచెప్పాలని పేర్కొన్నారు.

1954 లో ఇండోచైనా నుండి ప్రెస్స్ తొలగిపోవటానికి కారణభూతమైన జెనీవా ఒప్పందపు 12వ వార్షికోత్సవం జూలై 20న జరుగనున్న సందర్భంలో యీ వ్యాఖ్యానం చేశారు.

ప్రదేశ ఎన్నికల సంఘానికి ఏకగ్రీవ ఎన్నిక సాధ్యమే

—శ్రీ సంజీవరెడ్డి ఆశాభావం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 17:

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘంలోని 11 వ స్థానం ఏకగ్రీవంగా భర్తీచేయడం సాధ్యమేనని కేంద్ర రవాణా శాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ ఆశాభావం వెలిబుచ్చారు

శ్రీ సంజీవరెడ్డి తమ స్వగ్రామమైన ఇల్లూరుకుంటి ఇక్కడకు తిరిగివచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎట్టిపరిణామాలు సంభవించాయని భావించినప్పటికీ ప్రదేశ్‌కాంగ్రెస్ ఎన్నికల సంఘంలో 11వ స్థానానికి ఏకగ్రీవముగా ఎన్నిక జరుగగలదని తానిప్పటికీ భావిస్తున్నానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఆంధ్రలో అందరికీ ఆమోదయోగ్యమైన సమ్మతియంగల వ్యక్తి లేకపోలేదని ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులతో నుండుగా సంప్రదించకుండా, కాంగ్రెసును పటిష్టం చేయడానికి కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ డి. సంజీవయ్యతో ఒక అంగీకారానికి ఎలా రాగలరు ప్రశ్నించగా, ఆంధ్రలో కాంగ్రెసును పటిష్టం చేయడానికి కంటే పనిచేయడానికన్నా తమ ఇరువురి మధ్యా ఎట్టి ఒప్పందం లేదని శ్రీ సంజీవరెడ్డి సమాధానమిచ్చారు.

అంటే ముఖ్యమంత్రిని, ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షులను రంగంనుంచి బయట ఉంచడానికి మీరు యత్నిస్తున్నారని దీని అర్థమా ? అని శ్రీ సంజీవరెడ్డిని ప్రశ్నించగా ముఖ్యమంత్రిని, ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుని బయట ఉంచమనే ప్రశ్న ఎక్కడ ఉంది అన్నారు. వారుకూడా రంగంలో ఉండాలని తాము కోరుతున్నామని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ఇవాళ సాయంత్రం బయలుదేరి విమానంలో ఢిల్లీ వెడుతున్నారు.

బండాలో పోలీసు కాల్పులపై విచారణ

విచారణ సంఘం నియామకం

లక్నో, జూలై 17: బండాలో జూలై 12 వ జరిగిన పోలీసు కాల్పులపై విచారణ జరిపేందుకు అలహాబాద్ హైకోర్టుకు చెందిన లక్నో బెంచ్‌లో న్యాయమూర్తి శ్రీ రమేశ్‌మిశ్రాతో ఏక సభ్య విచారణ సంఘాన్ని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నియమించింది.

ఏక సభ్య విచారణ సంఘం మూడు నెలల్లో తమ నివేదికను సమర్పించవలసి ఉంటుంది.

ఆఫ్రో ఏషియన్ రచయితలతో హనోయ్ సమావేశం

హాంగ్‌కాంగ్, జూలై 17 : జూలై 9వ పెకింగ్‌లో అంతమైన ఆఫ్రో ఏషియన్ రచయితల సమావేశంలో పాల్గొనటానికి వచ్చిన ప్రతినిధులను, పరిశీలకులను చైనా కమ్యూనిస్టుపార్టీ అధినేత మావో సేటుంగ్ నేడు కలుసుకొన్నారని పెకింగ్ రేడియో ప్రసారం చేసింది.

విదేశీ అతిథులు శ్రీ మావోను కలుసుకొన్నప్పుడు కోపో మొదలో యితర చైనా నాయకులు అక్కడ ఉన్నారట.

రైల్వే ప్రమాదాల్లో రాజకీయ కుట్ర

ఇటీవల సంఘటనల దృష్ట్యా సందేహం కలుగుతోందని పాటిల్ ప్రకటన

బొంబాయి, జూలై 17:

బొంబాయిలోను, తదితరచోట్ల ఇటీవల జరిగిన రైలు ప్రమాదాల వెనుక రాజకీయ కుట్ర ఏమైనా ఉన్నదా అనే విషయం తాను పరిశీలిస్తున్నట్టు రైల్వే శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ పేర్కొన్నారు

శ్రీ పాటిల్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రమాదాలకు మనుషులలో లోపమే కారణమని రైల్వే అధికారులు భావిస్తున్నారని ఆయన అన్నారు. అయితే రైల్వే ప్రమాదాలకు సంబంధించిన సిబ్బంది పట్ల మెలకువగా ఉండవలసిందని తాను అధికారులను ఆదేశించినట్లు ఆయన చెప్పారు. ఈ ప్రమాదాలవెనుక రాజకీయ ప్రయోజనాలు ఉండవచ్చునే భావం తనకు కలుగుతోందని శ్రీ పాటిల్ వివరించారు.

ఇటువంటి ప్రమాదాలు ఇటీవలనే హఠాత్తుగా ప్రారంభమయినందున తాను ఈ విషయంపై అభిప్రాయం కలుగుతోందని శ్రీ పాటిల్ అన్నారు. ఈ ప్రమాదాల అనంతరం అల్లర్లు జరిగాయని, అవి కూడా ఒక పథకంతోనే జరిగినట్లు కన్పిస్తున్నదని శ్రీ పాటిల్ వివరించారు.

బొంబాయిలో జరిగిన ఈ ప్రమాదాల అల్లర్లకు అతివాద రాజకీయ పక్షం కేవలం నైతికంగానే కాదు ఏదో ప్రత్యక్షంగా ఎన్నో లోతుగానే తీసుకు ముడిపెడతారా అని పత్రికలు అనుకోవచ్చునని శ్రీ పాటిల్ అన్నారు రెండు కూటాలవారు ఈ విధమైన అల్లరి చేయగలరని ఆయన అల్లరిమూకలను పెచ్చరించారు. వారిని అణచివేసే పద్ధతులు తనకు తెలుసునని శ్రీ పాటిల్ హెచ్చరించారు.

రైల్వే ప్రమాదాలు గురించి, రైల్వే ఉద్యోగుల ఉద్యోగ పరిస్థితులు గురించి వ్యాయ విచారణ జరిపించాలని కొంతమంది కార్మిక నాయకులు చేసిన అభ్యర్థనను శ్రీ పాటిల్ త్రోసిపుచ్చారు.

ఈ ప్రమాదాలవెనుక రాజకీయ ప్రయోజనాలు ఉండవచ్చునని, రైల్వే కార్మిక నాయకులు మినిమమ్‌వేజెస్ కోరా చేసిన ప్రకటనను శ్రీ పాటిల్ తాము చేసిన ఆరోపణకు మద్దతుగా పేర్కొన్నారు.

—:o:—

జూలూరుపాడు వద్ద నీటిమట్టం పెరుగుదల

విద్యుత్ సప్లయి పెరుగుపడే సూచన

(స్వకీయ విలేఖరి) విశాఖపట్నం, జూలై 17:

జూలూరుపాడు డామ్‌లో నీటి మట్టం నేటి ఉదయానికి రెండున్నర అంగుళాలు పెరిగింది ఇప్పుడు నీటి మట్టం 64½ అంగుళాలు వుంది ఇందువల్ల మూడు ఖండ జలవిద్యుత్ కేంద్రం నుంచి విద్యుచ్ఛక్తి సరఫరాలో స్థిరత్వ ఎదిగిన తొలగడానికి అవకాశం లభించింది

ఈ ఏడాది వర్షాలు ఆలస్యంగా ప్రారంభమయినప్పటికీ, మాడిపండ్ ఇతర విద్యుత్ ప్రాజెక్టు సరిపడా ప్రాంతాలలో ఇంకా వర్షం కురుస్తున్నది. ఇదే విధంగా వర్షాలు కురిస్తే త్వరలో రాష్ట్రంలో విద్యుత్ సప్లయిలోటును తగ్గించగలరని భావించవచ్చు.

రిక్రీ నెలలో సూపర్ విద్యుదుత్పాదక యంత్రాలు పనిని పునరుద్ధరించారు. గత 15 రోజులనుంచి రెండు ఉత్పాదక యంత్రాలు మాత్రమే పని చేస్తున్నాయి.

నైఋతి ఋతుపవనాల మూలంగా కోస్తా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నప్పటికీ పుష్కలంగా వర్షాలు పడటం లేదని వాతావరణ పరిశోధక కార్యాలయం ప్రకటన తెలుపుతున్నది.

సికింద్రాబాద్‌లో నాల్గు సెంటీమీటర్లు, హనుమకొండ, కొత్త గూడెంలలో మూడు సెంటీ మీటర్లు వర్షం కురిసింది.

—:o:—

ఎక్కువ కాంతివంతమైనది ఎక్కువ కాలం మన్నుతుంది



Account Test Andhra Pradesh) for: Executive officers, Subordinate officers. Parts: I, II, P.W.D. Headmasters, Deputy Inspectors Test, Zilla Parishad Account Test, Postal tuition offered. Prospectus free. Apply to: Account Test Institute; Egmore; Madras-8

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

పోస్టుబాక్స్ నెం. 2784.
1-తిరి, మౌంట్ రోడ్, మద్రాసు—2.

టెండరు నోటీసు

No. E/: [8]/66

కొయ్యతో తయారు చేసిన పాలెట్లు (కేట్లు) సప్లయి చేయుటకై సీలువేసిన టెండర్లు నిర్ణీత ఫారములో (ఇతరులకు మార్చుకూడనివి) దాఖలు చేయ కోరబడుచున్నవి. ఈ ఫారములను పైన తెలిపిన ఆఫీసు నుండి, ఫారము నెట్టు ఒకటికి రు. 15/— వంతున పగుగా లేక మనియార్డరుగా (తిరుగు జమరాదు) చెల్లించి పొందవచ్చును. ఈ టెండరు ఫారములు రీజనల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, నైజాం షుగర్ ఫ్యాక్టరీ బిల్డింగ్స్, పతే మైదాన్, హైదరాబాద్—4, ది రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, బంజారా హిల్స్, శక్తి విలాస్‌రోడ్, తిరువేంద్రం—14, ది రీజనల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సికింద్రాబాద్ బ్యాంకు బిల్డింగ్స్, గాంధిజోర్, బెంగుళూరు—9 మరియు ది రీజనల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, 1/144, మౌంట్‌రోడ్, మద్రాసు—6 వారి ఆఫీసుల నుండి కూడా తేది 11 జులై 66 నుండి 26 జులై 66 వరకు పొందవచ్చును. టెండర్లతో దరఖాస్తు పొమ్ము రు. 5000 — లను తక్షణకే, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వారి పేర, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక దీని ఇతర షెడ్యూలు బ్యాంకు నందు గాని చెల్లించి పొందిన డిపాజిట్—ఎట్—కాల్ రశీదును జతపరచి, 153, మౌంట్‌రోడ్, మద్రాసు—2 వద్దగల ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆఫీసునకు, 27 జులై 66 తే. 12 గంటలలోగా చేరునట్లు పంపవలెను. తూకపు పొమ్ము చెల్లించి టెండర్లు గమనింపబడవు. విజయము పొందిన టెండరు నిర్ణీత ఫారములలో నొకదానిలో రు. 20000 సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించవలసినదిగా కోరబడెదరు. టెండర్లు ముందుగా టెండరు షరతులు మరియు నిబంధనలు జాగ్రత్తగా, తమ క్షేమము కొరకై, టెండరుదారులు చేయుటకు ముందు చదువగోరబడెదరు వది. కొయ్య పాలెట్లు టెండరు షెడ్యూలులో తెలిపిన స్పెసిఫికేషనుల ప్రకారము అచ్చితముగా ఉండవలెను. వీనిని టెండరు ఆమోదములెలువడిన మూడు నెలలోగా, చక్కగా ఉపయోగపడు స్థితిలో కోరిన ప్రాంతములకు సప్లయి చేయవలెను. వెంటనే కావలసిన కొయ్యపాలెట్ల సంఖ్య సుమారు 25000. ఇవి దక్షిణ రాష్ట్రములు నాలుగింటిలోని ఫుడ్ కార్పొరేషన్ వారి గిడ్డంగులకు వెంటనే కావలసివున్నవి.

హెడన్‌సా
HADENSA
మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరుకును

జిల్లాపరిషత్ కార్యాలయం, కడప

టెండరు నోటీసు

మధ్యాహ్న భోజన పథకము క్రింద భోజన పదార్థములను లారీలో రైల్వే స్టేషనుండి, జిల్లా పరిషత్తు గోదామునకుచ్చు, జిల్లా పరిషత్తు గోదామునుండి మండలాలకు తోలి చేర్చుటకుగాను సీలువేసిన టెండర్లు రిజిష్టర్డ్ లారీ వోనర్లనుండి 30—7—66 వ తేదీ సాయంకాలము 4 గంటలవరకు కడపజిల్లా పరిషత్తు సెక్రటరిగారికే కోరబడుచున్నవి. సదరు టెండరు ఫారములను జిల్లా పరిషత్తు ఆఫీసులో రు. 1—00 డబ్బు చెల్లించినగాని, లేక "కడపజిల్లా పరిషత్తు ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ఫండు" కు రు. 1—00చలానా రూపముగో జమకట్టినగాని పొందవచ్చును.

టెండరు ఫారములు టెండరు నిబంధనల జాబితా 16-7-66తేదీనుండి26—7—66 తేదీ మధ్యాహ్నము 12 గంటలవరకు జిల్లా పరిషత్తు ఆఫీసులో ఇవ్వబడును.

టెండరు ఫారములు పంపు కవరుమీద ఈ క్రింది వివరములు కనబరచవలెను.

"Tenders for transport of CARE food materials"

(సం)డి సి హెచ్ వెంకటనరసిరాజు,
శాఖాధికారి.

సి. పి. డబ్ల్యు. డి., మద్రాసు

ఈ క్రిందివనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, మద్రాస్ సెంట్రల్ డివిజన్(నార్త్), సి. పి. డబ్ల్యు.డి., 12, హడాన్‌రోడ్డు, మద్రాసు 6 వారు 25—7—66 తేదీవరకు సీలువేసిన టెండర్లు కోరుచున్నారు. (i) వైట్‌వాష్ ఎన్.హెచ్. ఆంధ్ర యూనివర్సిటీ ఆవరణములో రేడియో మీటియోలాలజికల్ అబ్జర్వేటరీ భవనము కట్టుట. రేడియో సాండి (అడ్మినిస్ట్రేషన్), అబ్సర్వేషన్ రాడార్ టవర్ భవనము హైడ్రోజన్ జనరేషన్ సిలిండర్, బెలూన్లు నింపుటకుస్టోరు చేయుటకు షెడ్డు మరియు కెమికల్ స్టోరేజి భవనము కట్టుట. ఎస్టిమేటు ఖరీదు రు. 1,24,075. (ii) విశాఖపట్నం డాల్ఫిన్స్ నోసెందు తుపాను హెచ్చరిక రాడార్ భవనము కట్టుట. ఎస్టిమేటుఖరీదు రు. 91,009. టెండరు ఫారముల ఖరీదు (i) అయిటము రు. 10 —మరియు 2% అమ్మకపుపన్ను. (ii) వ అయిటము రు. 5/— మరియు 2% అమ్మకపు పన్ను. ఇతర వివరములు 13-7-66 తేదీగలఇండియన్ ట్రేడ్ జర్నల్‌చూడవలెను. DA—XI(355)/66

తిమ్మసముద్రం పంచాయతి - టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు గ్రామ పంచాయితీ తరపున చవటపల్లియందుగల ఆఫీసులో ఈ క్రింది పంతకముదారునిచే చేరువేరుగా సీలువేసిన టెండర్లు 27—7—66 తేదీ ఉదయం 11 గంటలవరకు అందుకొనబడును. డిపాజిట్ లేని టెండర్లు నిరాకరింపబడును. ఇతర వివరములు ఆఫీసునుండి పొందవచ్చును.

క. నెం.	పనిపేరు	ఎస్టిమేటు	డిపాజిట్టు
1.	చవటపల్లిలో ఆఫీసు బిల్డింగు కట్టుట.	రు. 5,500	రు. 275
2.	చవటపల్లిలో బావికి ప్లాట్‌ఫారం కట్టుట.	రు. 700	రు 35

చవటపల్లి పోస్టు, చిత్తూరు జి. & జి. } ఎస్ ఎ రవూఫ్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు నెం. 3/66-67

ఈ క్రింద తెలిపిన ప్రదేశములలో స్టాకు చేయబడిన భారీ తారు డ్రమ్ములను కొనుగోలు చేయుటకు సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఎ.పి.ఎస్ ఆర్.టి.సి, రెడ్‌టాంక్, గుంటూరు—1 వారిచే కోరబడుచున్నవి.

గుంటూరు డిపో	.....	473
ఎరిసారావుపేట డిపో	.....	150
చీరాల డిపో	.....	110
తెనాలి డిపో	.....	93
రేపల్లె డిపో	.....	83
మొత్తం		909

టెండర్లు పోస్టుద్వారా లేక స్వయముగా 25—7—66వ తేది మధ్యాహ్నం 2—30 గంటలవరకూ సదరు అధికారిచే అందుకొనబడి అదే రోజు మ. 3—00 తెరువబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,
ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. గుంటూరు.

దండకారణ్య బలంగీర్ - కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

టెండరు నోటీసు నెం KB/66/66 తేది 14-7-66

కొత్తవలస బైలడిల్లా నూతన రైల్వేమార్గము నిర్మాణము సందర్భముగ "పిల్లలు గృహములకు, నర్సుకు భవనములకు ఇంటర్నల్ ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్లు నిర్మాణమొనర్చుటకు మరియు అంబగూడ, జగదల్‌పూర్‌వద్ద ఎలక్ట్రికల్ పోల్ హెడ్‌పెయింటింగ్ నిర్మాణమొనర్చుట" పనులకు నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు లైసెన్సుపొందిన మరియు అనుభవముగల ఎలక్ట్రికల్‌కంట్రాక్టర్లనుండి కోరబడుచున్నవి.

టెండరులతోపాటు చెల్లించవలసిన ధరావతు సొమ్ము : రు. 1,432/—
టెండరులతోపాటు చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిటు : రు. 358/—

2. టెండర్లు ఈ క్రింద తెలిపిన అధికారి కార్యాలయమున 30—8—1966 తేది మధ్యాహ్నం 3—00 గంటలవరకు అందుకొనబడి అదేరోజు సా. 3—30 గంటలకు తెరువబడును.

3. టెండరు డాకుమెంట్లు కావలసినవారు రు. 10/—(పది రూపాయలు మాత్రము చీఫ్ క్యాషియర్, డి.బి.కె. రైల్వే ప్రాజెక్టు, వాల్తేరు ఆర్.ఎస్. వారికి స్వయంగా లేక మనియార్డరుద్వారా చెల్లించి (ఎట్టి పరిస్థితులలోనూ తిరిగి ఇవ్వబడదు.) పొందిన రసీదుతో ఈ క్రింది నంతకుదారుని కార్యాలయమున దాఖలుపర్చి ఆఫీసు పనివేళలు అన్ని రోజులలోనూ 29—8—1966 తేదివరకు పొందవచ్చును.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ & చీఫ్ ఇంజినీర్,
డి.బి.కె. రైల్వే ప్రాజెక్టు, వాల్తేరు. ఆర్.ఎస్.

వెనుకబడిన దేశాలలో వ్యవసాయానికి సహాయం

అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అభివృద్ధి దేశాలకు అమెరికా సూచన

వాషింగ్టన్, జులై 17 :

వెనుకబడిన దేశాలలో వ్యవసాయాభివృద్ధికి సహాయం చేయడానికి ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇవ్వవలసిందని వచ్చే మాసం యిక్కడి సమావేశమయ్యే పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాజ్యాలను అమెరికా అభ్యర్థించనున్నది.

అభివృద్ధి, ఆర్థిక సహకార వ్యవస్థకు చెందిన అభివృద్ధి సహాయసంఘ సమావేశం యిక్కడ యూనెల 20, 21 తేదీలలో జరుగుతుంది. ఈసమావేశానికి అమెరికా తన అభిప్రాయాన్ని తెలియ జేస్తుంది.

జనాభా పెరుగుదలతో సమానంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరగనందున ఏర్పడిన ఆహారధాన్యాలలోటు కారణంగా అమెరికా తన సహాయకార్యక్రమాన్ని తిరిగి రూపొందించుకొంటుంది.

వ్యవసాయాభివృద్ధికి తోడ్పడే సహాయానికి ఎక్కువ ప్రాధాన్యాన్ని యివ్వవలసిందని ఇతర అభివృద్ధి చెందిన దేశాలకు అమెరికా కోరవున్నట్లు అధికారులు చెప్పారు.

సహాయం తోడ్పడే దేశాలు సహాయం పొందే దేశాలు అమెరికాలో మిగులు ఆహారధాన్యాలపై ఎక్కువగా ఆధారపడి వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసి పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యం యిస్తున్నారని అమెరికన్ ప్రభుత్వం భావిస్తోంది.

జనాభా పెరుగుదల, వ్యవసాయోత్పత్తి ప్రస్తుత విధంగానే కొనసాగే పక్షంలో 1985 తర్వాత ఆహార దిగుమతి లోటును తీర్చడానికి అమెరికా మిగులు ధాన్యాలు చాలవని బుజువు చేస్తూ అమెరికా అధికారులు నేడు లెక్కలు చూపారు.

వెనుకబడిన దేశాల వ్యవసాయోత్పత్తిని మొత్తం మీద ఏటా వాటిగు శాతం పెంచాల్సిన లక్ష్యంగా ఉండాలని అధికారులు అన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించగలిగితే, 1975 నాటి మొత్తం ఆహార ధాన్యాల లోటు రెండు కోట్ల తొమ్మిది లక్షల టన్నుల మాత్రమే ఉంటుంది. అలాకాక ఆహారోత్పత్తి ప్రస్తుత దోరణిలోనే ఉంటే, 1975 నాటికి వాటిగు కోట్ల రెండు లక్షల టన్నుల ధాన్యాల లోటు ఉంటుంది. ఈ అంచనాలో చైనా, ఆసియాలోని ఇతర కమ్యూనిస్ట్ దేశాలను చేర్చలేదు.

—:o:—

"నిడివి తక్కువ చిత్రాలు తీయాలి"

శ్రీ లక్ష్మీనరసయ్య హితవు : 'పరమానందయ్య శిష్యులు' ఉత్సవం

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 17 : తెలుగు చిత్రాల నిడివి తగ్గించి, మరింత ఆకర్షణీయముగా, రసవత్తరంగా చిత్రాలు నిర్మించాలని రాష్ట్ర పంచాయితీరాజు మంత్రి శ్రీ ఎం.ఎస్. లక్ష్మీ నరసయ్య నేడిక్కడొక రసవత్తర సభలో హితవు చెప్పారు.

శ్రీ జేవీ ప్రొడక్షన్స్‌వారి పరమానందయ్య శిష్యులు కళ, రాష్ట్రంలో పలుచోట్ల శతదినోత్సవం చేసుకున్న సందర్భంలో ఏర్పాటుచేసిన రవీంద్రభారతి సభకు ఆరోగ్య శాఖామంత్రి శ్రీ శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు.

చిత్ర దర్శకుడు శ్రీ పుల్లయ్య, నిర్మాత శ్రీ తోట సుబ్బారావు, నటీనటులు శ్రీయుతులు ఎస్.టి. రామారావు, ముక్కామల, శోభన్ బాబు, పద్మనాభం, అల్లురామలింగయ్య, కుమారి ఎల్. విజయలక్ష్మి, విజయలలిత హాజరైనారు. పూర్ణా పిక్చర్స్ అధినేత శ్రీ జి. కామరాజు, చిత్ర రచయిత శ్రీ సదాశివబ్రహ్మం, శ్రీ ఘటనేని మున్నగువారు కూడా సభకు హాజరయ్యారు.

మంత్రి శ్రీ లక్ష్మీ నరసయ్య తమ ప్రసంగంలో పాడుపై చిత్రాలు తీయడం తెలుగు చిత్రరంగంలో పరిపాటిగా మారుతున్నదనీ, అలాంటి మూడు గంటలు ప్రేక్షకులు కూర్చొని చూడటం కష్టదాయకమని పేర్కొన్నారు.

పరమానందయ్య శిష్యులు కళలోనూ అందరి అభినందించారు. అనంతరం చిత్రాలలో పటించి ఆంధ్ర ప్రేక్షకుల మన్ననలు పొందిన మూగనోము పాటుడు శ్రీ రామారావును అందరు అభినందించారు.

తర్వాత ఆయన నిర్మాత, నటీనటు, సాంకేతిక బృందానికి బహుమతులు పంపిణీచేశారు. శ్రీ పి. నారాయణరెడ్డి ప్రసంగిస్తూ ఈ చిత్రంలో పాటలు రాసే అవకాశం ఇచ్చినందులకు నిర్మాత దర్శకులకు కృతజ్ఞత తెలిపారు.

అనంతర్వాత చిత్ర నాయకుడు శ్రీ ఎస్. టి. రామారావు మాట్లాడుతూ ప్రేక్షకుల అభిమానమే చిత్ర పరిణామకు దేవగ్రహ అన్నారు. ముందునుండుకూడా వారిఆశీస్సులు ఇలాగే అభిస్తూ ఉంటాయని ఆశిస్తున్నారు.

నదాశివబ్రహ్మం, పద్మనాభం, కె.ఆర్. విజయ, విజయలక్ష్మి, ముక్కామల, నటుపాల, రాజబాబు, అల్లురామలింగయ్య మున్నగు వారుకూడా ప్రసంగించారు.

ప్రారంభంలో పూర్ణా అధినేత శ్రీ కామరాజు సభకుస్వాగతించారు. నిర్మాతలోటుసుబ్బారావు ముఖ్య అతిథులను పుష్పమాలలు సమర్పించారు.

శ్రీ జి. బ్రహ్మయ్య

హైదరాబాద్, జులై 17 : రాష్ట్ర కార్మిక పరిషత్తు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నేడిక్కడ నుంచి విమానంలో విజయవాడ వెళ్లారు.

దివిసీమ మత్స్య పరిశ్రమ అభివృద్ధి

త్వరలో పథకం అమలు : తోట రామస్వామి హామీ

హైదరాబాద్, జులై 17 : కృష్ణాజిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మత్స్య పరిశ్రమ సలహా సంఘం సభ్యుడు అయిన శ్రీ మండలి వెంకట కృష్ణారావు, గత శుక్రవారంనాడు శ్రీ తోట రామస్వామిని, మత్స్య పరిశ్రమాభివృద్ధిశాఖ డైరెక్టర్ శ్రీ ప్రభాకరరావును కలుసుకుని, దివిసీమలో మత్స్య పరిశ్రమాభివృద్ధికోసం రూపొందించబడిన బృహత్పథకం అమలుకు సత్వర చర్యలు గైకొనే విషయమై చర్చలు జరిపారు.

విజయవాడలోని ఆంధ్ర మత్స్యపరిశ్రమల కేంద్ర సహకార సంఘం ఈ పథకం నుంచి ఈ పథకం అమలు చేయించాలని ప్రతిపాదించబడింది. కృష్ణా నదీముఖంవద్ద మత్స్య దివిసీమలో మత్స్యలు పుష్కలంగా అభివృద్ధియి. పరిశ్రమ సహాయము, ప్రోత్సాహము లేకుండ వల్ల ఈ ప్రాంతంలోని జెన్నవారు చాలా వెనుకబడి ఉన్నారు.

ఈ ప్రాంతంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి, జెన్నవారి పరిస్థితి మెరుగుపరచడానికి 46 లక్షల ఖర్చు కాగల ఒక బృహత్పథకాన్ని రూపొందించటం జరిగింది. దివిసీమలోని జెన్నవారి అభివృద్ధికోసగాను, చేపలు పట్టే రేవు నిర్మాణం, జెన్నవారికి శిక్షణ మొదలైనవాటికి 11 లక్షలు ఖర్చుచేయాలని, మత్స్య పరిశ్రామికుల సహకార సంఘానికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలే అయిదు లక్షల రూపాయలు పెట్టుబడిగా ఇవ్వాలని ఈ పథకంలో లక్ష్యించబడింది. మిగతా 30 లక్షల రూపాయలు వ్యావసాయిక రిఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి సంపాదించేందుకు ప్రయత్నించబడుతున్నది.

ఈ పథకాన్ని త్వరలో చేపట్టగలమని శ్రీ తోట రామస్వామి శ్రీ కృష్ణారావుకు వాగ్దానం చేశారు. కేంద్ర మత్స్యపరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎస్.పి. భక్తా, ఈ నెల 18, 19 తేదీలలో దివిసీమ పర్యటిస్తారు.

మంత్రి శ్రీ పి. వి. జి. రాజు

హైదరాబాద్, జులై 17 : రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ పి.వి. జి. రాజు ఈ రోజు హైదరాబాదునుండి విమానంలో బయలుదేరి విశాఖపట్టణం వెళ్లి, రేపటి రోజు అక్కడ జరిగే ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేట్ సమావేశానికి హాజరవుతారు. శ్రీ రాజు మరల 20వ తేదీన రాజధాని నగరం చేరుకుంటారు.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50 సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.

మంగళవారం; జులై 19 :

హైదరాబాద్—ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 మాట్టిముక్తావళి 6.50 స్వర వల్లరి 7.45 సుగంధసంగీత్.

మ. 11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 చిత్రవర్షి 2.00 అతిథి సంగీత్ 2.20 గేయాలు గాంధర్వ.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 విజయవాడ వారి 6.25 ప్రస్తుతాంశం 6.30 గ్రామస్థుల కేడియోగోష్ఠి 7.15 క్విజ్ 7.25 ముఖ్య ప్రకటనలు 7.30 కేడియో వార్తావాహిని 8.00 మీరు కోరిన పాటలు 8.40 వాద్యసంగీత్ 10.35 జనగణమన.

హైదరాబాద్—బి

కడప (333.3 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా. 5.30 నుండి రా. 9.30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6.00 ఎ వరకు 8.00 ఎ వరకు.

మ. 11.45 ఎ వరకు 12.30 ఎ వరకు 2.10 గానమధ 2.20 ఎ వరకు.

సా. 5.30 ఎ వరకు 7.15 ఎ వరకు 10.35 జనగణమన.

విజయవాడ

(337.1 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 మాట్టిముక్తావళి 6.50 వాద్య గోష్ఠి 7.15 డి. కనకదుర్గ 7.45 సంగీత శిక్షణ 8.30 వరకుటక్.

మ. 11.45 పాటశాలలకు 12.05 గానమధ 1.00 వనితావాణి.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలితగీతం 6.05 వాద్యబృందం 6.30 వంటసీమలు 7.15 క్విజ్ 7.25 ముఖ్య ప్రకటనలు 7.30 కేడియో వార్తావాహిని 7.45 చిత్రతరంగిణి 8.00 ఉభయకుశలోపరి 9.30 "మోహినీ రుక్మాంగద" 10.35 జనగణమన.

మద్రాస్—ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.05 జి.ఎస్. లాంతి 6.55 అరుణవాక్కు 7.00 బజారు ధరలు 7.30 సంగీతామృతం 8.15 రూపకం 9.15 వాద్యగోష్ఠి 9.45 ఎం.ఆర్. గీతాలు 10.15 పెల్లెట్టి 10.30 వాద్యసంగీతం.

మ. 12.00 కార్మికుల కార్యక్రమము 1.00 స్త్రీలకు 1.40 వాద్యగోష్ఠి.

సా. 5.30 పిం. 6.20 చిత్రగానం 6.45 వాణిక 7.00 మధురగీతం 7.30 వ్యవసాయదారులకు 8.30 శ్రోతలు కోరిన పాటలు 9.15 వాద్యగోష్ఠి సంగీతం 10.30 చిత్రగానం 11.00 వి.ఆర్. కృష్ణన్ 12.0 జనగణమన.

మద్రాస్—బి

(211.3 మీటర్లు)

ఉ. 6.00 ఎ వరకు 7.15 అంజలిగీతం 7.30 ఎ వరకు.

మ. 11.55 ఎ వరకు 1.00 పాశ్చాత్య సంగీతం.

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరకు 6.20 వాణిజ్య వార్తలు 6.40 బీజ 7.15 సామాన్యుని సమస్యలు 8.00 ఎ వరకు 9.30 పాశ్చాత్య సంగీతం 10.35వ జనగణమన.

ఉస్మానియా యూనివర్సిటీ :

బి. కాం. పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జులై 16 1966 మార్చి, ఏప్రిల్ నెలల్లో జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం బి.కాం. మొదటి సంవత్సరం పరీక్షలలో ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థులు కృతార్థులయ్యారు.

5203 06 23 24 26 27 31 33 35 37 39 41 43 45 46 47 48 53 54 85 86 87 302 03 04 06 07 09 11 13 16 18 20 21 23 24 25 29 30 36 37 40 43 45 46 48 50 58 59 64 66 74 77 80 82 85 86 89 90 92 94 95 96 97 98 99 401 03 22 24 25 28 29 30 37 39 40 41 45 52 72 76 77 80 84 86 87 88 89 93 94 95 97 505 09 12 13 25 26 28 29 30 34 36 37 59 61 64 65 66 68 69 71 77 78 79 81 88 92 604 05 06 07 08 09 10 13 20 21 22 25 30 31 32 35 36 40 59 60 63 64 70 73 74 75 80 87 88 89 94 97 704 05 08 16 18 20 21 22 27 29 33 36 40 41 42 44 49 50 51 52 53 57 58 81 87 88 89 99 800 04 08 09 11 12 13 15 16 17 22 25 27 31 32 33 34 40 43 52 55 63 65 66 69 75 79 80 82 91 92 93 97 99 902 10 11 14 19 31 38 40 41 42 53 60 61 64 71 78 79 85 88

6003 09 11 12 15 19 20 22 23 24 25 26 27 29 30 31 32 33 34 57 58 65 70 79 86 91 102 40 46 48 50 51 61 67 69 73 79 227 45 56 64 66 67 70 71 74 79 82 84 87 89 90 96 300 06 10 11 12 13 15 16 20 22 25 27 30 32 33 34 41 46 47 49 50 52 54 55 57 58 59 60 62 70 78 84 85 414 18 23 26 28 29 30 33 43 49 54 55 57 58 59 62 65 69 70 71 76 79 83 86 502 06 07 09 10 12 14 18 19 20 23 24 25 26 27 32 35 51 54 56 57 67 72 84 85 86 602 04 06 24 25 26 33 51 57 62 63 65 69 70 73 77 78 87 91 95 99 700 02 03 22 30 32 37 47 48 63 66 67 68 69 72 74 75 76 77 79 80 82 83 84 94 96 97 98 99 802 04 05 06 10 13 14 19 21 22 24 26 32 40 43.

6006 నెంబరుగల అభ్యర్థి ఫలితం తర్వాత ప్రకటింపబడును.

ఎం. ఎ. (ప్రీవియస్) పరీక్ష ఫలితాలు

హైదరాబాదు, జులై 17 : 1966 ఏప్రిల్, మే నెలల్లో జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎం. ఎ. (ప్రీవియస్) పరీక్షలలో ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థులు కృతార్థులయ్యారు.

ఎం. ఎ. (ప్రీవియస్) ఎకనమిక్స్

కృతార్థులు : 145 46 47 50 54 57 58 59 60 61 62 67 75 80 81 83 84 88 89 98.

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటించబడును : 708 711.

ఎం.ఎ. (ప్రీవియస్) లింగ్విస్టిక్స్

కృతార్థులైనవారు : 390 91 93 94 95.

ఎం. ఎ. ఉర్దూ (ఫైనల్)

ద్వితీయశ్రేణి : 1131 32 36.

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థులు పరీక్షలో తప్పారు : 1107 మరియు 1135

బి. ఇ. III (సివిల్)

ఈ క్రిందివారు కృతార్థులయ్యారు :— 1430 32 35 36 39 40 41 42 46 49 50 52 53 55 56 58 60 61 62 63 64 65 మరియు 67.

పరీక్ష పూర్తి చేసినవారు : 1406 09 11 12 15 16 18 75 78 79 80.

బి. ఇ. II మెటలర్జీ

ఈ క్రింది వారు కృతార్థులయ్యారు :— 1646 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60.

1847 నెంబరు అభ్యర్థి మెటీరియల్స్ థియరీ పరీక్షలో తప్పాడు. అతనిని తర్వాత ఉన్నత తరగతి చదవడానికి అనుమతించారు. కనుక అతడు పరీక్షలో కృతార్థుడైనట్లే గాని తర్వాత ఉన్నత పరీక్షకు హాజరు కావడానికి అనుమతించారు.

పాకిస్తాన్‌కు కాశ్మీర్ కాంగ్రెస్ అధ్యక్షుని హితవు

శ్రీనగర్, జులై 16: పాకిస్తాన్ తన విధానమునకు విరుద్ధమైనదని భారత దేశంలో స్నేహంగా వుండటం అలవర్చుకోవాలని కాశ్మీర్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సద్యుద్ల్ షేక్ అబ్దుల్లా హితవు చెప్పారు.

బారాముల్లా జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ అబ్దుల్లా 'జవహర్ సొరంగ' మున్నగు వినాశాలను తీవ్రంగా ఖండించారు.

రెండేళ్ల సెకండరీ కోర్సు నిష్ప్రయోజనం

పి. యు. సి. ని వెంటనే రద్దుచేయాలని

ఉస్మానియా ఉపాధ్యాయులు డాకర్ రెడ్డి సూచన

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 17 : హయ్యర్ సెకండరీ స్కూళ్లలో ఇప్పటికే పది తరగతులు ఉన్నందువల్ల ప్రీ యూనివర్సిటీ కోర్సు స్థానే, రెండు సంవత్సరాల హయ్యర్ సెకండరీ కోర్సుప్రవేశపెట్టడంవల్ల, ఆశించినప్రయోజనం సిద్ధించదని, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ డి.ఎస్. రెడ్డి అన్నారు.

విద్యాసంఘం నివేదికపై వ్యాఖ్యానించేటప్పుడు నిజాయితీగా పత్రికావిలేఖరులు కోరగా ఆయన పై విధంగా తెలిపారు.

త్రిభాషా సూత్రాన్ని పరిరక్షించాలి విద్యా సంఘం చేసిన సిఫార్సు విశేషించి చెప్పుకోదగినదని ఆయన అన్నారు.

డాక్టర్ రెడ్డి ఇలా అన్నారు : "దేశంలో విడుదలైన అత్యంత ముఖ్యమైన పత్రాలలో ఒకటిగా విద్యాసంఘం నివేదికను పేర్కొనవచ్చును. సంఘంలో ప్రదేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన ప్రముఖులు ఉన్నందువల్లగాక, స్కూళ్లకు మరియు రాజకీయ, పార్టీలకు అతీతంగా, దక్షిణేట్ తత్వాతవరకూ ఉన్న మొత్తం విద్యా వ్యవస్థకు ఏకమాత్రంగా పరిశీలించి సమర్పించబడినది గనుక, నివేదికను అత్యంత గౌరవంతో మరు పరిగణించవలసి ఉన్నది. ఇలాంటి సమీక్ష దేశంలో ఇంతవరకూ జరుగలేదు.

ఉపాధ్యాయుల నేతలపై వ్యాఖ్యానిస్తూ, అన్ని రకాల పురోభివృద్ధికి అధ్యాపకుల కీలక పాత్రగుర్తించ బడినదా అని విలేకరులతో పేర్కొనబడిన అంశం సముచితమైనదని డాక్టర్ రెడ్డి అన్నారు. అత్యంత ప్రతిభావంతుల శ్రద్ధవారి ఉపాధ్యాయ వృత్తికి ఆకర్షించుటం ముఖ్యమనీ, అయితే ఏ రాష్ట్రమూ అనుసరించని నిధులు కేటాయించలేదు గనుక ఈ లక్ష్యం ఎంతవరకూ నెరవేరుతుందో చేసి చూడవలసి ఉన్నదని అయన చెప్పారు.

ఒకే రకమైన ఏనికి, రుజువైన ఎలాంటి వాడయినా, ఒకే రకమైన వేతనాలు ఉండాలని సిఫార్సు చేసినట్లుకనిపిస్తుందనీ, అయితే ఒకటి రెండు తరగతుల ఉపాధ్యాయుల విషయంలో ఈ సూత్రంనుంచి వైదొలగటం కొంత నిరుత్సాహకరంగా ఉన్నదనీ, అయన అన్నారు.

విద్య పద్ధతిని గురించి ప్రస్తావిస్తూ, స్కూలు విద్య కాలపరిమితి, విద్యలో మార్పుకు నిర్దిష్టమైన దశలు విషయంలో చేయబడిన సిఫార్సులుకూడా ముఖ్యమైనవని డాక్టర్ రెడ్డి తెలిపారు. మొదటి డిగ్రీ కోర్సు మూడు సంవత్సరాలు ఉండాలని సిఫార్సుచేయటంలో విద్యాసంఘం విజ్ఞత ప్రదర్శించినదని అయన అన్నారు.

రెండు సంవత్సరాల హయ్యర్ సెకండరీ విద్యా కోర్సు చాలా నిర్మాణాత్మకమైన సిఫార్సు అని తాను భావిస్తున్నప్పటికీ, అత్యంత ప్రభావమైన ఈ దశను, జూనియర్ కళాశాలవంటి స్వతంత్ర విద్యా సంస్థలుగాక హయ్యర్ సెకండరీ స్కూలుకు అప్పగించాలనీ అనటం తమకు బాగా నిరుత్సాహం కలిగించింది. అయన చెప్పారు.

ప్రీ యూనివర్సిటీ కోర్సును త్వరగా రద్దు చేయటం అత్యవసరమనీ, అయితే హయ్యర్ సెకండరీ స్కూళ్లలో ఇప్పటికే 10 తరగతులు ఉన్నందువల్ల రెండు సంవత్సరాల హయ్య

రైల్వేల అభివృద్ధికి ఆరుకోట్లడాలర్లుఅప్పు

ప్రపంచ బ్యాంకుతో ఒప్పందం: పాటిల్ ప్రకటన

బొంబాయి, జూలై 17: భారత రైల్వేల అభివృద్ధికై ప్రపంచ బ్యాంకు సుమారు 6 కోట్ల 80 లక్షల డాలర్లు ఋణ ఒప్పందంపై సంతకాలు చేసినట్లు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లో పర్యటించినపుడు సంతకాలు చేశామని రైల్వేమంత్రి శ్రీ పాటిల్ నేటిరాత్రి ఇక్కడ తెలిపారు.

వాతకాపోత్పత్తిలో లోకోమోటివ్‌ల కర్మాగారాలకే అనుమతులైన విడిభాగాల దిగుమతికై ఎగుమతి దిగుమతుల న్యాయకులతో ఒక ఒప్పందం కుదిరిందనీ, దీనిపై సంతకాలు జరుగగలవనీ ఉన్నదనీ నేటిరాత్రి పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ పాటిల్ అన్నారు.

తాను విదేశాలలో పర్యటించినపుడు ఆయా దేశాలలో రైళ్లేలు ఎలా పని చేస్తున్నాయో తెలుసుకొన్నామనీ, రైల్వేలలో భద్రతా చర్యల గురించి పరిశీలించామనీ శ్రీ పాటిల్ అన్నారు.

తాను పర్యటించిన ప్రతిచోటా "సెంట్రల్ ట్రాఫిక్ సిస్టమ్"ను ప్రత్యేకంగా రైల్వేశాఖ ప్రవేశపెట్టాలని తాను కేంద్రప్రభుత్వాన్ని కోరగలమని రైల్వే మంత్రి అన్నారు. ఇప్పటికే ఈ పద్ధతి ఈశాన్య రైల్వేలో గోరఖ్‌పూరు స్టేషన్‌లో పని చేస్తున్నదని ఆయన అన్నారు. దీనివలన 100 మైళ్ల ప్రాంతంలో రైళ్ల రాకపోకలను ఆపరేటర్ తెలుసుకొనటానికి వీలు కలుగుతుంది.

మరొక శీఘ్రతా చర్య ఆటోమేటిక్, కంట్రోలు పద్ధతి ప్రవేశపెట్టటం. దీని వలన రైళ్లకు సిగ్నల్స్‌కు సంబంధం ఏర్పాటు చేస్తారు. రైలు బాగా జేజిపోతే ఈ పద్ధతి ప్రకారం రైలు తనంతట తానే ఆగిపోతుంది.

బొంబాయిలో ట్రాక్ సర్క్యూటింగ్ పద్ధతి ఉపయోగించటమే మాతుగా పెద్ద ప్రమాదం జరిగిందని ఆయన చెప్పారు. ఆ పద్ధతి ప్రకారం అంతా సవ్యంగానే ఉన్నది. అయితే ఆ సమయంలో ఆపరేటర్ ఏదో అసహ్యంగా ఉన్నదనే అపోహతో ఏదో చేశాడు. దానితో ప్రమాదం జరిగింది అని రైల్వేమంత్రి అన్నారు.

నర్సుల పంతంకుని చికాగోలో పట్టివేత

చికాగో, జూలై 17: ఎనిమిదిమంది నర్సు విద్యార్థినులను హత్య చేశాడనే అభియోగంపై నానికుడు రిచర్డ్‌స్పేక్ అనే వ్యక్తిని నేడు చికాగోలోని ఒక హోటలులో అరెస్టు చేశారు.

నర్సుల హంతకుడుకోసం దేశవ్యాప్తంగా గాలింపుతీవ్రంగా జరిగింది.

పోలీసులు అరెస్టు పట్టుకొన్నప్పుడు అతడి ముఖంపైతీగాయాలు, పెట్టుకు వున్నవి. అతడిని పోలీసువ్యాన్‌లో ఆస్పత్రికి తీసుకు వెళ్లారు.

గత గురువారం రాత్రి నర్సుల గదిలోకి దొరబడి 8 మందిని ఒకరితరువాత ఒకరిని గొంతు పిసికి చంపిన వ్యక్తి లుయిజేవని పోలీసులు గతరాత్రి గుర్తుపట్టారు.

హత్యలు జరిగినప్పుడు అదృష్టవశాత్తు సంచలించిన డాక్టరు బతికి బయటపడిన ఫిలిపినో వర్క్ కుమారికారజోన్ అతడి చాయా చిత్రాన్ని గుర్తుపట్టింది.

'సోవియట్ భూమి' పాఠకుల సమావేశం

విజయవాడ, జూలై 17: ఈనెల 23వ తేదీన ఇక్కడి హనుమంతరాయ గ్రంథాలయంలో 'సోవియట్ భూమి' పాఠకుల సమావేశం జరుగుతుంది. మద్రాసులోని సోవియట్ కాన్సులేటు జనరల్ సమాచారశాఖ మరియు అభివృద్ధి శ్రీ వి.ఎం. అనిత్‌కోవ్, సహాయ సంపాదకులు శ్రీ పెట్టి ఈశ్వరరావు ఈ సమావేశానికి అతిథులుగా హాజరవుతారు.

శ్రీ వార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు. శ్రీయుతులు వి.వి. కృష్ణారావు, కవులూరి వెంకటేశ్వరరావు, కె. రామకోటేశ్వరరావు ప్రసంగిస్తారు.

8 గంటలప్పుడు కాలిందని, ఇంటికి ఈశాన్య దిశలో ఎడ్లపొడి లాటాకుల క్రింద ఒక కుర్రాడు మైకేల్ వున్నాడని, ఎందుకు నిప్పు అంటించావని అతన్ని ప్రశ్నించానని, నేనే నా ఇల్లు తగలపెట్టుకున్నానని అతను అబద్ధపెట్టాడని, రు. 30 ల కోసం నేనే నా ఇంటికి నిప్పు అంటించుకున్నానని మైకేల్ పోలీసులకు రిపోర్టు చేశాడని వివరించారు. తన భార్య శ్రీ కాకాని వెంకటరత్నం ఇంట్లో వని చేస్తుందనికూడ పావయ్య తన సాక్ష్యంలో తెలియచేశారు.

లోటుకూర అన్నపూర్ణమ్మ ఇచ్చిన సాక్ష్యం తాను ఆద్దె ఇంట్లో వున్నానని బియ్యం మిల్లులో ఉదయమునుండి పనిచేసి మధ్యాహ్నం 12 గంటలకు డ్యూటీ చేసి వచ్చానని పేడ పిళ్లు పొనుముందామని పొయ్యిరాజేసి, పిళ్లు పెట్టి నిద్దుర పోయానని, కొంత సేపటికి లేచి చూచేటప్పటికి మంటలు కనిపించి తాపే కేకలు పెట్టానని, తన ఇల్లు కాలిపోవటానికి తన పొయ్యిలోని నిప్పే కారణం అన్నారు. అలాగే ఉయ్యాల సీతమ్మ కూడ కొలాయిపద్ద కుండపెట్టి, ఇంట్లో చుట్ట వెలిగించి కొలాయి వద్దేనరికి ఆ చుట్టను చూరుకు ఆధారమైన గోడమీద పెట్టానని ఆ చుట్ట నిప్పు ఆరిపోయే పుంటుందని తాను భావించాని నిజంగా ఆరిపోయిందో లేదో తాను చూడలేదని ఒకవేళ ఆ చుట్ట నిప్పు చేత తన ఇల్లు తగలవడితే తగలనీ పండనప్పుడని సాక్ష్యంలో తెలియచేసింది.

ఆవుల నరసమ్మ చెప్పిన సాక్ష్యంలో మధ్యాహ్నం పిల్లు కాయటానికి పొయ్యి రాజేసి పిల్ల లిండే పొయ్యిమీద పెట్టానని పిల్లు కాగి నిప్పు చల్లారింది కాని పిల్లరేలు వున్నాయని నాటిల్ల పొగరావటానికి వీలులేదని, పొయ్యికెదైన కొంచెం దూరంగా పొగ వచ్చిందని, ఇంటి వెనకాల వున్న అమ్మాయి పొగపుస్తోంది అని కేకలు వేసేటప్పటికి ఇద్దరు పూటిల్లలను తీసుకొని బయటికి వచ్చానని, లోపల పొగలేదని, పొగ వచ్చిందో లేదో తెలియదని చెప్పింది.

పెద్దింటి అప్పుజస్వామి ఇచ్చిన సాక్ష్యంలో 13 వ తారీఖున తన ఇల్లు అంటుకున్నప్పుడు తాను ఇంట్లోలేనని ప్రొద్దున్న పనికి వెళ్ళి రాత్రి 11 గంటలకు వచ్చానని, విషయం తెలుసుకున్నాను అప్పు ఎలా జరిగిందో తెలియదన్నారు.

ఎండింటి ఎర్రోమ్మ, తపుకూరి సత్యనారాయణ, ఏపులుల వెంకటలక్ష్మి, ఆనిట్ల వెంకటసుబ్బమ్మ, దుట్టి కృష్ణమూర్తి, కేసు సుబ్బారావు, ఎర్ర రాములు కూడా తమ సాక్ష్యం చెప్పారు.



అమెరికా వ్యవసాయ మంత్రి శ్రీ ఆర్వెల్ల్ డ్రీమన్ పతినివేలంగా గుంటూరుకు వచ్చినప్పుడు విమానాశ్రయంలో కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం స్వాగతం యిస్తున్న దృశ్యం.

వియత్నాంలో అమెరికా విధానం

హైదరాబాదులో నిరసన ప్రదర్శనం

హైదరాబాదు, జూలై 17: వియత్నాంలో అమెరికా జరుపుతున్న "యుద్ధ కృత్యాలకు" నిరసన తెల్పుతూ నేడు ఇక్కడ కార్మికులుఒక పెద్ద వూరేగింపు జరిపారు.

"వియత్నాం సమైక్యతావారం" సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘాల కాంగ్రెసు ఈ వూరేగింపుకు అధ్యక్షం వహించింది.

వూరేగింపులో వెక్కువ మంది స్త్రీలు కూడా ఉన్నారు. అమెరికా వ్యతిరేక నినాదాలు చేస్తూ పిరు అమెరికా సాంస్కృతిక కేంద్రానికి వెళ్లారు.

తదుపరి జరిగిన సభలో పలువురు కార్మిక నాయకులు వియత్నాంలో అమెరికా అనుసరిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ, అమెరికా తన సైన్యాలను అదేశం నుంచి ఉప సంహరించుకోవాలని కోరారు.

సభానంతరం అమెరికా సాంస్కృతిక కేంద్రం ఎదుట, "మెరికా సామ్రాజ్యవాదానికి చిమ్మాంగా ఒక బొమ్మ"ను తగుల బెట్టి నట్టు హైదరాబాద్ నగర కమ్యూనిస్టు సంఘం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటన తెల్పుకొంది.

దక్షిణ వియత్నాంలో బాంబు ప్రేలుడు

10 మంది మృతి: 15 మందికి గాయాలు

సైగాన్, జూలై 17: సైగాన్‌కు 560 కిలోమీటర్లు వాయువ్యంగావున్న క్వాంగ్ ఎన్ రాష్ట్రం రాజధాని టామ్‌కీలో నిన్న రాత్రి ప్లాస్టిక్ బాంబు ప్రేలి 10 మంది చనిపోయారనీ, మరో 15 మందికి గాయాలు తగిలాయనీ తెలుస్తున్నది.

ఉపాధ్యాయ వాలంటరీ దక్షిణ వియత్నాం సైనికులు. గాయపడినవారు హత్రంపౌరులు.

ఒక బస్సు స్టాప్‌లో ఈ బాంబు ప్రేలింది. రక్తసిక్తంగా మారాడు గుప్పలు నాలుగుమయ్యాయి.

వారణాసి, జూలై 17: ఉత్తరప్రదేశ్ బంద్ సందర్భంగా ప్రెసిడెంట్ డిటెన్షన్ చట్టంక్రింద అరెస్టయిన, పార్లమెంటులో సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ రాజ రాయణ మరొక ముగ్గురు నిన్నరాత్రి రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులపై విడుదలను, వారిపై కేసులను కూడా ఉపసంహరించినట్లు తెలుస్తున్నది.

శాంతి ప్రతిపాదనలకు హోచిమిన్ తిరస్కృతి

(1 వ పేజీ తరువాయి)

దానికి అధ్యక్షుడు జాన్సన్ మరొక పది లక్షల మంది సైనికులను మరొక వేయి విమానాలను అక్కడ దింపవచ్చును.... కాని ఈ యుద్ధం అయిదు సంవత్సరాలు జరిగిన 20 ఏళ్ళు సాగినా, అంతకు మించినకాలం జరిగినా విజయం సాధించే వరకు పోరాటం జరపాల్సిన హో ప్రజల కృతనిశ్చయం నిశ్చలం మొక్కవోదు" అని ఆయన స్పష్టం చేశారు.

విజయ సాధనకు సోషలిస్టు ప్రభుత్వాలు యావత్ప్రపంచాలు కూడా ఉదారంగా సహాయం చేయగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శాంతి ప్రతిపాదనలకు చెంప పెట్టు

వియత్నాం యుద్ధం కొన్ని దశాబ్దాలు కొనసాగవచ్చునని హెచ్చరించటం ద్వారా ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ శాంతి ప్రతిపాదనలకు చెంప పెట్టు పెట్టారు.

ఎట్టి అవధులు ఎదుర్కొనవలసి వచ్చినా, ఎంతటి త్యాగాలు చేయవలసి వచ్చినా ఉత్తర వియత్నాం ప్రజలు సమైక్యతతో, ఒక వ్యక్తిగా నిలబడి అందరు సమన్నద్ధం కాగలరు అని ఆయన అన్నారు.

సైనిక సమాయత్తం ఉత్తర్వుపై అధ్యక్షుడు స్వయంగా సంతకం చేశారు. ధాని అన్ని పత్రికలూ ప్రముఖంగా ప్రచురించాయి

నిజమైన శాంతిని వియత్నాం ప్రజలు కోరుతున్నారు. అమెరికా శాంతి, అమెరికన్ శాంతి మాకు అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.

అమెరికన్ సైనికులు యుద్ధ నేరస్తులుగా విచారించబడాలని ప్రపంచ నాయకులు చేసిన విజ్ఞప్తిని డా. హోచిమిన్ తన రేడియో ప్రసంగంలో విన్నవించారు.

అమెరికన్ సైనికులను యుద్ధ నేరస్తులుగా విచారిస్తే ఉత్తరవియత్నాం అమెరికన్ ప్రజలకు బద్ధ శత్రువు కాగలదని అమెరికా అధ్యక్షుని ప్రత్యేక దూత శ్రీ హారిమన్ హెచ్చరించారు.

అధ్యక్షుడు హో ప్రసంగాన్ని సైనిక పత్రిక క్వాన్‌డాయ్ ప్రముఖంగా ప్రచురిస్తూ పీడి పీమైనా అమెరికన్‌లను పూర్తిగా వోడించ

కేంద్ర ప్రభుత్వ పన్నులపై వచ్చే దావాల విచారణ

సర్క్యూట్ బెంచీలతో ప్రత్యేక హైకోర్టు ఏర్పాటుకు యోచన: మంత్రి పథక్ వెల్లడి

కలకత్తా, జూలై 17: పన్నులకు సంబంధించిన కేసుల విచారణ నిమిత్తం ఏర్పాటు చేయదలచిన హైకోర్టు తాలూకు శాశ్వత సర్క్యూట్ బెంచీలను బొంబాయి, కలకత్తా, మద్రాసు, అలహాబాదు, లహమ్మదాబాదు నగరాలలో నెలకొల్పేవిషయం పరిశీలించగలమని న్యాయశాఖామంత్రి శ్రీ సి. ఎన్. పథక్ నేడు ఇక్కడ చెప్పారు.

ఇప్పుడు సంకల్పించిన హైకోర్టు ఢిల్లీలో ఉంటుందని, దాని తాలూకు సర్క్యూట్ బెంచీలు అయా ప్రాంతాలలో కేసులను శీఘ్రంగా పరిష్కరించేయుటకు తోడ్పడగలవనీ కూడా శ్రీ పథక్ ఇక్కడ న్యాయవాదుల సమావేశంలో ప్రసంగిస్తూ తెల్పారు.

ఈ హైకోర్టును ఏర్పాటు చేయటం పన్ను కలిగే సాధక బాధకాలను గూర్చి సమావేశం చర్చించింది. అడ్వకేట్‌జనరల్ శ్రీ శంకరదాస్‌బెనర్జీ కూడా సమావేశానికి విజ్ఞప్తి చేయగలరు.

సాధారణ హైకోర్టు ఏర్పాటు విషయమై తాము ప్రజాస్వామిక పద్ధతులో వ్యవహరిస్తున్నామనీ, ఈ విషయాన్ని గూర్చి అందరి అభిప్రాయాలు తెలుసుకుంటున్నామనీ కేంద్ర న్యాయశాఖామంత్రి తెల్పారు. గత కొన్ని సంవత్సరాలుగా పేరుకొని పోయిన కేసులను పరిష్కరించటంలో అనుసరిస్తున్న జాప్యాన్ని నివారించేందుకు తాము స్థిర సంకల్పంతో ఉన్నామనీ, కేంద్రప్రభుత్వ పన్నులకుసంబంధించిన కేసులపై ఇప్పుడు అనేక హైకోర్టులు విచారణ జరుపుతున్నందున వరవడి విరుద్ధ వైఖరిర్పులు వచ్చే అవకాశం ఏర్పడి, జాప్యానికి దారి తీస్తున్నదనీ ఆయన వివరించారు.

బ్రహ్మపుత్ర నీటిమట్టం తిరిగి పెరుగుదల

షిల్లాంగ్, జూలై 17: బ్రహ్మపుత్రాది నీటిమట్టం తిరిగి పెరుగుతున్నదని, ఇక్కడుగు అందుతున్న వార్తలు తెలుపుతున్నాయి. దిబ్రుగర్‌వద్ద నీటిమట్టం ప్రమాదస్థాయిని చేరింది. జోర్హాట్‌వద్ద నీటిమట్టం ప్రమాద స్థాయికన్నా 3.7 అడుగులు పెరిగింది. ధుబ్రి వద్దకూడా ఇదాగే పెరిగినట్లు తెలియవస్తున్నది.

కరీంగంజ్‌లోని పైలాలకాలి, బదర్పూర్‌లోని పరిస్థితి మెరుగుపడుతున్నది. అయితే ఉత్తర పశ్చిమాలలోని నిన్నటి ప్రాంతం ఇంకా నీటిలోనే మునిగి వున్నది.

బదార్‌జిల్లాలోని ఇటీల సంభవించిన వరదల నివారణలో తమ విధ్యుక్తధర్మాన్ని నిర్లక్ష్యం చేసినందుకు, ప్రభుత్వం ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ను సస్పెండ్‌చేసింది.

రాష్ట్ర మంత్రుల శాఖలలో మార్పు

సంజీవరెడ్డి, రామచంద్రారెడ్డిగార్ల వ్యాఖ్య

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 17: నలుగురు రాష్ట్రమంత్రుల శాఖలలో నిన్న ప్రకటించిన మార్పులపై కేంద్ర రవాణాశాఖమంత్రి శ్రీ సంజీవరెడ్డి వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు: "శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి, గట్టి నాయకుడు. శ్రీ బ్రహ్మానందరెడ్డికి తుది నిర్ణయంచేసే అధికారం ఉంది కాబట్టి శాఖలపునర్విభజనచేసుకోతగిన విషయంకాదు".

శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ జరిపిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ పై విధంగా చెప్పారు.

శాఖల పునర్విభజనపై తమ అభిప్రాయాన్ని తెలిపి అడగగా ఆహారశాఖామంత్రి శ్రీ తాపు చంద్రారెడ్డి "అది నేను వూహించినదే" అన్నారు. శ్రీ రామచంద్రారెడ్డి ఇదివరలో సివిల్సు, వాణిజ్యపన్నులశాఖలను చూసేవారు.

శ్రీ సంజీవరెడ్డి గదిలోనికి పత్రికా ప్రతినిధులు ప్రవేశించిన సమయంలో, ఆయన టేబుల్‌పై 'ఆంధ్రపత్రిక' ఉంది.

పి.వి.జి.తో సంజీవరెడ్డి చర్చ

రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ పి.వి.జి. రాజును వారి ఇంటివద్ద నేటి ఉదయం శ్రీ సంజీవరెడ్డి కలుసుకున్నారు.

ఆ తర్వాత ఆహారశాఖామంత్రి శ్రీ తాపు చంద్రారెడ్డి, శ్రీ పి.వి.జి. రాజు విమానంలో విశాఖపట్టణానికి బయలుదేరి వెళ్లారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 17: ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రేపు విమానంలో ఢిల్లీ వెడుతున్నారు. ఇంజన్ కవచ్చిన చిక్కుల్లో ఢిల్లీ వెళ్లవలసిన విమానం రాలేదు. ఆ విమానం 18వ తేదీ వెళ్లవారు జామున 2 గంటలకు రాగలదని భావించ బడుతున్నది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజుతో కలసి ఆయనవెళ్లేవిమానంలో ఢిల్లీ వెడతారు. నేటి సాయంత్రం ఇక్కడ నుంచి ఢిల్లీ వెళ్లవలసియున్న కేంద్ర రవాణా మంత్రి కూడా ఇదే విమానంలో ఢిల్లీ వెడతారు.

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం సమావేశం నేడే

న్యూఢిల్లీ, జూలై 17: కాంగ్రెస్ కేంద్ర ఎన్నికలసంఘం తొలి సమావేశం రేపు ఇక్కడ జరుగుతుంది. మద్రాసునుంచి నేడు ఇక్కడకు తిరిగివచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజు సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఎన్నికల సంఘంలో కాంగ్రెస్ కార్యవర్గం సభ్యులు 8 మంది గాక, ఇటీవల ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఎన్నికైన 5 గురు సభ్యులు వున్నారు.

ఈ సంఘం వచ్చే ఎన్నికలకు అధ్యర్యం వహిస్తుంది.

అభ్యర్థుల ఎన్నిక, ఎన్నికల ప్రచారానికి సంబంధించిన సమస్యలను రేపటి సమావేశంలో పరిశీలిస్తారు.

చేపలకై వెళ్ళిన బెస్తవాని గల్లంతు

సముద్రంలో పెనుగాలి, వర్షం కారణం

లజిప్పి, జూలై 17: పెట్టల్లోనుండి సామానులు ప్రకారం నిన్న కూడ చేపలపట్టేకై సముద్రంలో పడవలలో బయలుదేరిన 12 మంది జెస్తవారిలోను ఒకరను తప్పిపోయి నట్లు తెలుస్తున్నది. సముద్రంలో పెనుగాలి, వర్షం మూలంగా వారు చెల్లా చెదరయ్యారు. మిగిలిన పదకొండుమంది యీ ఉదయం తీరానికి చేరుకొన్నారు.

పి.డబ్ల్యు.డి శాఖస్థలంలో వేలాది గుడిసెలు

అగ్నిప్రమాదాల న్యాయవిచారణలో వెల్లడి

విజయవాడ, జూలై 17: విజయవాడ దుర్గాగ్రామంలోని కార్మిక నగరంలో (అప్పుడాన సమాజం రోడ్డు, రవిన్ కాలువకుమధ్య) కొన్ని వేలమంది ప్రజలు పబ్లిక్‌వర్క్సుశాఖ స్థలంలో పర్మిషన్ లేకుండా గుడిసెలు వేసుకున్నారని నిన్నటిరోజు ఇక్కడ జరిగిన అగ్నిప్రమాదాల న్యాయవిచారణ సందర్భంలో వెల్లడయింది. వీరంతా భూమిపట్టా హక్కులు కడుతున్నారుటగాని, ఇంటిపన్ను కట్టడం లేదని కూడ ఈ సందర్భంలో వెల్లడయింది.

ఆరుగురు సంవత్సరాలక్రిందట ప్రభుత్వం ఖాళీచేయమని నోటీసు ఇచ్చిందని అప్పుడు తాము అంతా పోయి ఇక్కడికి వచ్చేసిన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి నివేదించుకున్నామని, తమకు వేరే స్థలం చూపించేదాకా తమను మీరు ఖాళీ చేయించరని, దాని వేరే స్థలం కూడ చూపబడినప్పుడు తప్పక ఖాళీచేసి వెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని నిన్నటిరోజు సాక్ష్యంలో తెలియజేయబడింది.

పాక్‌తో మైత్రికి భారత్ ఆకాంక్ష

అయూబ్‌ఖాన్‌కు ఇందిరాగాంధి సందేశం

న్యూఢిల్లీ, జూలై 17: రానున్న కాలంలో భారత్ పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు మెరుగుపరచడంలో ప్రగతి సాధనకు తాను ఎదురు చూస్తున్నానని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

పాస్కానుంచి తిరిగి ఢిల్లీ వచ్చునప్పుడు గత రాత్రి పాకిస్తాన్ భూభాగం మీదుగా విమానంలో వస్తూండగా అయూబ్‌ఖాన్‌కు శ్రీమతి గాంధి ఒక సందేశం పంపుతూ, స్నేహపూర్వకమైన పొరుగు దేశాలుగా భారత్, పాకిస్తాన్‌లు కలిసి మెలిసి వుండగలవనే అభిప్రాయం తనకుకలదన్నారు. ఉభయ తారకమైన రీతిలో శాంతియుతంగా రెండు దేశాల మధ్య వివాదాలు పరిష్కారం కాజాలని సమస్య లేదని ఆమె అన్నారు.

పాస్కానుంచి బయలుదేరిన తర్వాత సోవియెట్ ప్రధాని కొసిగిన్‌కు శ్రీమతి గాంధి ఒక సందేశం పంపుతూ, తన పాస్కా పర్యటన పెక్కు ప్రధానమైన రంగాలలో భారత్,రష్యాల మధ్య వెలకొనివున్న మైత్రి సహకారాలు దృఢీకరణకు, విస్తరణకు మరొక అవకాశాన్ని కలిగించిందన్నారు.

అంతర్జాతీయ శాంతి పరిరక్షణ సహకార విషయంలో భారత్ రష్యాల మధ్య వెలకొన్న సర్వహిత ఏకాభిప్రాయం ఉభయ దేశాలకు, ప్రపంచానికి శాశ్వత ప్రయోజన కరం కాగలదన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. పరీక్షా సమయంలో దృఢంగావున్న ఉభయ దేశాల మధ్య మైత్రి సంబంధాలు రానున్న సంవత్సరాలలో మరింత దృఢతరం కాగలవన్న విశ్వాసం తనకు కలదని ఆమె చెప్పారు.

ఉజ్బెక్‌స్తాన్ మీదుగా వస్తున్నందుగా ఉజ్బెక్ రిపబ్లిక్ అధ్యక్షురాలు మదాం సమీరిదినోవాకు ఒక సందేశం పంపుతూ, తాష్కెంట్ శాంతి, ఆశా భావాలకు మారు పేరుగా తాము భావిస్తున్నామని అంటూ భూకంపాలకు గురియైన బాధితులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియన్ ప్రధాని హైవాండన్‌కు కూడా అభినందన సందేశం పంపారు.

న్యూఢిల్లీ, జూలై 17: అమెరికాలో వైద్యసౌకర్యాల అభివృద్ధికి తగు సూచనలు చేసేందుకు భారత కేరళ గవర్నర్ శ్రీ ఎ. పి. జైన్ నాయకత్వాన భారత ప్రభుత్వం ఒక పరిశీలకబృందాన్ని నియమించింది. ఈ బృందంలో ఎనిమిది మంది సభ్యులున్నారు.

జిత్‌నగర్‌కు వరద ప్రమాద నివారణ

ఎత్తుకానికి కేంద్ర సమ్మతి: నేడు ప్రారంభోత్సవం

విజయవాడ, జూలై 17: భారతప్రభుత్వ రవాణాశాఖవారు ఇక్కడి అజిత్‌నగరం రోడ్డు రక్షణకు ఒక గట్టు నిర్మాణాన్ని ఆమోదించి నట్లు ఇక్కడికి తెలియవచ్చింది. ఇందుకు 4 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా.

కార్మికులకు నిలయమైన ఈ అజిత్‌నగరం ప్రతియేటా బుడమేరు వరదలకుమునిగి పోయే దురవస్థకు గురియవుతోంది. ఈ సమస్యను పరిశీలించేందుకు ఇప్పుడు ఈ గట్టు సంకల్పింపబడింది.

ఈ నిర్మాణానికి ప్రారంభోత్సవం రేపు సాయంత్రం 5 గంటలకు జరుగుతుంది.

రాష్ట్ర పబ్లిక్‌వర్క్సుశాఖ మంత్రి శ్రీ టి.వి. రామయ్యలు ప్రారంభోత్సవంచేస్తారు. కేంద్ర పీటిపోరుదల శాఖామంత్రి డా. కె. ఎల్. రావు అధ్యక్షత వహిస్తారు.

—:o:—

ఫ్లోరిడాలో విమాన ప్రమాదం

జాక్‌సన్‌విల్, (ఫ్లోరిడా) జూలై 17:— 34 మంది సైనికులను తీసుకు వెడుతున్న సైనిక విమానానికి నిన్న రాత్రి ఆకాశ మధ్యలో నిప్పు అంటుకోగా, అందులోని వారందరూ గాలి గుమ్మటాల ద్వారా కిందికి సురక్షితంగా దిగిపోయారు. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడడం గాని, మరణించడం గాని జరగ లేదని అధికారులు పేర్కొన్నారు.

జాక్‌సన్‌విల్‌కు పశ్చిమంగా 17 మైళ్ళలో ఈ విమానం నేల కొరిగి దగ్ధమైంది.

ఈ విమానం 7 నేల అడుగుల ఎత్తుకు వెళ్లిన పిదప అగ్ని ప్రమాదానికి గురి అయింది. ఇంజన్‌లో అగ్ని ప్రజ్వరిల్లగానే పైలట్ హెచ్చరించారు.

హెచ్చరిక

ఇందువలన ప్రజలందరికీ తెలియజేయడమేమనగా ఫౌంటెన్ కిలములపై "పైలట్ - మేడ్ యిన్ జపాన్" అని వ్రాయబడి ఒక్కొక్క కిలము రు. 2/- వంతున విక్రయించబడుచున్న కిలములు అసలైనవి కావు మీ అమూల్య ధనమును యీ నకిలీ కిలములకై దుర్వ్యయము చేయకండి

ది పైలట్ పెన్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్. మద్రాసు-1

మంచి ఆరోగ్యముకొరకు
మరియు ఎక్కువ పాలు ఇచ్చుటకు

OK బ్రాండ్
పశుగ్రాసం

అన్ని పశువులకు విటమిన్లుతో కూడిన ఆహారము,
50,72 కిలోల బస్తాలలో దొరుకును.
దొరుకు చోట్లు:

గుంటూరు జిల్లా –
(1) సంబారు పార్థసారథి అండ్ కో., బండలు బజారు, గుంటూరు.
(2) కోరమాండల్ ఏజెన్సీస్, వంతపేట, ఒంగోలు.
(3) కిసాన్ ట్రేడర్సు, పోలీసుస్టేషన్ ఎదుట, దర్బార్‌రోడ్డు, చీరాల.
(4) కిసాన్ ట్రేడర్సు, బస్‌స్టాండు దగ్గర, బాపట్ల.
(5) శ్రీ కన్యకాపరమేశ్వరీ జనరల్ స్టోర్సు, తెనాలి.
(6) గుడ్‌విల్ ట్రేడింగ్ కంపెనీ, కళామందిర్ కెదురుగా, చిలకలూరి పేట.

కృష్ణాజిల్లా –
(1) గజవల్లి కోటయ్య, నూకల సుబ్బారావు అండ్ కో. } కెనాల్‌రోడ్డు, విజయవాడ.
(2) యండూరి రాధాకృష్ణమూర్తి, పి. వి. ఆర్. కృష్ణమూర్తి } మసీదు సందు, విజయవాడ.
(3) జయా ట్రేడర్సు, లిఙ్కరోడ్డు, గుడివాడ.
(4) శ్రీ సీతారామ ట్రేడింగ్ కంపెనీ, కొత్తపేట, నూజివీడు (కృష్ణాజిల్లా)
(5) శ్రీవెంకటేశ్వర ఏజన్సీస్, ప్రొప్రయిటర్: శ్రీపతి కొండయ్య, 122 సత్యాలపేటి, కనిపిపట్టం

పశ్చిమగోదావరి జిల్లా :–
(1) రామకృష్ణా ట్రేడింగ్ కంపెనీ (సాలిస్ పెర్టిలైజర్ డిస్ట్రిబ్యూటర్స్), కెనాల్‌రోడ్డు, ఏలూరు.
(2) లక్ష్మీనరసింహం అండ్ కో., మెయిన్‌రోడ్డు, పాలకొల్లు.
(3) పసిలిచెట్టి ఆంజనేయులు, మెయిన్‌రోడ్డు, భీమవరం.

తూర్పుగోదావరి జిల్లా :–
(1) బొగ్గవరపు సత్యనందం, చిట్టూరివారి వీధి, కాకినాడ.
(2) బొండాడ సూకరాజు అండ్ కో., తుని.

ముఖ్యమైన యితరజోట్ల స్టాకిస్టులు కావలెను

వివరములకు:
గుంటూరు, కృష్ణా, పశ్చిమ అండ్ తూర్పు గోదావరి జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్స్:
శ్రీ మధు ట్రేడింగ్ కంపెనీ, భావన్నారాయణ వీధి, విజయవాడ-1 (ఎ.పి.)

శ్రీకాకుళం, విశాఖపట్నం, పరలాకిమిడి, ఖమ్మం జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:
తారా ఏజెన్సీస్, గోపాలరావు రామచంద్రరావు వీధి, సూర్యారావుపేట విజయవాడ—2.

తిరుపతి కళాశాలల్లో:

చిత్తూరుజిల్లా విద్యార్థులకు ప్రవేశం నిలుపుదల?

దేవస్థానం విధానంపట్ల తల్లిదండ్రుల ఆందోళన

తిరుపతి, జులై 15: తిరుపతి దేవస్థానం కళాశాలలో చిత్తూరు జిల్లా విద్యార్థులను చేర్చుకోవటాన్ని దేవస్థానం కార్య నిర్వాహణాధికారి తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు తెలుస్తోంది.

దేవస్థానంవారి ఈ విధానంవల్ల కొన్ని వేలమంది విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు వెల్లడించారు. చిత్తూరుజిల్లా విద్యార్థులనందరిని వెంటనే కళాశాలలో చేర్చుకునేట్లు ఉత్తర్వు చేయాలనివారిని ప్రభుత్వాన్ని కోరారు.

తిరుపతి దేవస్థానం అధ్యక్షుడు కార్య నిర్వహణాధికారి స్థానిక శాసనసభ్యుడు, వేంకటేశ్వర ఆర్ట్సుకాలేజి ప్రిన్సిపాల్, సద్యోజాతి స్త్రీల కళాశాల ప్రిన్సిపాల్ గార్లతో కూడిన ఒక సంఘము తిరుపతి దేవస్థానం కళాశాలల్లోని విద్యార్థులను చేర్చుకొనడానికి ఒక విధానము రూపొందించారు. ఈ విధానము ప్రకారం 75 శాతం సీట్లు పొత్తంపీద కేవలం స్థానికులకే విద్యార్థులుండవలె. 25 శాతం సీట్లు స్థానిక, చిత్తూరుజిల్లా విద్యార్థులకు ఖాళీ. వీటికికూడా ప్రతిభమీద సీట్లు ఖాళీ.

75 శాతం సీట్లకు విద్యార్థులను చేర్చుకొనడం అయింది. స్థానిక విద్యార్థులకు, అనగా చిత్తూరుజిల్లా వారికి ఉద్దేశించిన 25 శాతం సీట్లకు ఇంకా ఎవ్వరిని చేర్చుకోలేదు. ఈ సీట్లకు విద్యార్థులను చేర్చుకోవడాన్ని దేవస్థానం అధికారుల విలువుదలచేశారు.

ఈ 25 శాతం సీట్లకు విద్యార్థులను చేర్చుకొనడానికూడ మళ్లీ ఒక విధానమును లేదా పద్ధతిని సంఘంవారు రూపొందించదలచినట్లు తెలుస్తున్నది. ఇందుకు జరుగనున్న సభను సమావేశమును కొందరు సభ్యులు తమ వ్యక్తిగతార్థం వాయిదా వేస్తున్నట్లు విద్యార్థులను చేర్చుకోవడం ఆపమని ప్రిన్సిపాల్ కోరుతున్నట్లు తెలుస్తోంది. విధాన నిర్ణయ సంఘ సభ్యులైన దేవస్థానము అధ్యక్షుడు, కార్యనిర్వహణాధికారి, స్థానిక శాసన సభ్యుడు హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఈ కళాశాలకి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

జులై 1వ తేదీన కాలేజీలు తెరచారు. ఇప్పటివరకు పరీక్షలకు ఒక నెలరోజులే వ్యవధి ఉన్నది. కాని ఇంతవరకు విద్యార్థులను చేర్చుకోలేదు.

విధాన నిర్ణయ సంఘ సమావేశము 19వ తేదీకి వాయిదా వేయబడినదనిలబ్దదేశిస్తూరు జిల్లా విద్యార్థులను చేర్చుకోవడం ప్రారంభ మవుతుందని తెలుస్తున్నది. ఈ సంఘం సమావేశము 19వ తేదీన జరిగినా, విద్యార్థులను చేర్చుకునేటప్పటికి మధ్యలో 10 రోజులు కడుతుంది. అప్పటికి జులై మాసము అంతం అవుతుంది.

పి.యు.సి. విద్యార్థులకు ఒకసారి వ్యవధి పూర్తి అయిపోతే తక్కిన 7 నెలల్లో వారికి పాఠాలు పూర్తిచేయడము కష్టమనుకుంటున్నారు.

—:o:—

తిరుపతిలో కవి సన్మానం

తిరుపతి, జూలై 16—ప్రతి జిల్లాలోని గ్రామముల రక్షణ, తాగునీరు, కవులను, పండితులను సన్మానించు పథకం పరిశీలించి ఆంధ్రప్రభుత్వం తరపున యిటీవల తిరుపతిలోని ప్రఖ్యాతకవి శ్రీ శంకరం బాడి సుందరాచారిని సన్మానించారు. ప్రభుత్వం తరపున చిత్తూరుజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వై. కృష్ణమూర్తి అధ్యక్షతన సభలు జరిగాయి. శ్రీ వి. ఎస్. వెంకటరాయుడు, కవిచక్రవర్తి కవితా తీరుతెన్నులను కళ్యాణకు పరిచయం చేశారు.

పథకం వెంకటేశ్వరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ బి. సుబ్బారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సుందరమైన కవిత్వం, సులభమైన శైలిలో "సుందర భారతము—సుందర రామాయణము సుందరాచారిగారు రచించారన్నారు. వారు "మాతెలుగు అల్లికి మల్లెపూదండ" అనే జాతీయగీతం ప్రజాబాహుళ్యంలో ఎంత ప్రచుర మైనదో తెలుసుకుంటే చాలు వారి కవిత్వం యొక్క గొప్పతనానికి అని పెలవిచ్చారు.

సుందరాచారి కవిత్వం యొక్క విశిష్టతను వెంకటేశ్వరయూనివర్సిటీ తెలుగు అధ్యాపకులు శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్య వివరించారు.

తరువాత శ్రీ వెంకటేశ్వర వోరియంటల్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ టి.కె.ఎస్. నరసింహాచారి, అధ్యాపకులు శ్రీ ముట్నూరు సంగమేశం, శ్రీ ఎస్. సచ్చిదానందంగార్లు ఉపన్యసించారు.

శ్రీ వరసింహాచార్లు సుందరాచారి రచనలను శ్రావ్యంగా గానంచేశారు.

ప్రభుత్వం తరపున బహుమతి రు116లు, శాలువ, ఫలములు సమర్పిస్తూ, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్—ఛాన్సలర్ శ్రీ డాక్టరు వి. ఏ. రామారావు కవియొక్క గొప్పతనాన్ని పొగడుతూ ఇది కాస్త్ర సాంకేతికయుగం. వస్తువందరికీ ప్రాధాన్యత గడించుకొంటున్న రోజులు. మానవ జీవితం మరింగా శాంతి ఆధ్యయరాల వైపు పురోగమించాలంటే నైతిక విలువలను కూడా పెంచి పోషించాలి. లేకుంటే భౌతిక విలువలు కూడా ఉపయోగం లేకుండా మొత్తం సంఘమే నాశనమవుతుంది. ప్రభుత్వం తలపెట్టిన యీ పథకం అట్టి నైతిక విలువల పునరుద్ధరణకు, ఆధ్యాత్మిక చింతనకు, సంస్కృతి వికాసమునకు దోహదం కాగలదని నా విశ్వాసం" అని చెప్పారు.

మునిసిపల్ హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ వెంకటనారాయణ సందర్భ సమర్పణ చేశారు. (స్వ. వి.)

కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాల్లో అనావృష్టి

తక్కావీబుణాల పంపిణీకి ప్రభుత్వం రు 5 లక్షలు కేటాయింపు

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, జూలై 16: నెల్లూరు జిల్లాలో అనావృష్టి ప్రాంతాలుగా ప్రకటించబడిన కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాల్లో ప్రజలకు ఉపశమనం కలిగించడానికి రు. 6 లక్షల మేరకు భూమిశిస్తు రెమిషన్ మంజూరు చేసినట్లు కలెక్టర్ శ్రీ మురళీధరరావు మొన్న ఇక్కడ తెలియ జేశారు. ఆ ప్రాంతంలో 4 లక్షల ఎకరాలు ఎండి పోయినట్లు అధికారులు పేర్కొన్నారు.

భూమిశిస్తు వసూళ్లు ఈ ఏడాది నాయిదా వేశారు. పొదిలిలో మంచినీటి కొరత మూలంగా, మంచినీరు లారీలపై సరఫరా చేస్తున్నారు. కనిగిరి తాలూకాలో 10, పొదిలి తాలూకాలో 3, దర్శి తాలూకాలో 3, బావులు లోతుగా త్రవ్వారు. అనావృష్టి దెబ్బతిన్న తాలూకాల్లో అవసరమైన చోట బావులు లోతుగా త్రవ్వడానికి పంచాయితీ సమితులకు కలెక్టర్ అధికార మిచ్చారు.

ఈజూన్ నుంచి ఇంత వరకు పై తాలూకాలకు 1200 టన్నుల విద్యుత్ సరఫరా చేశారు. 800 బస్తాల గోధుమలు సరఫరా చేశారు. వృద్ధులకు, వికలాంగులకు, గర్భిణీ స్త్రీలకు, పంచాయితీ అధ్యక్షుల పరామర్శలతో, తహసిల్దార్ గోధుమలు ఉచితంగా పంపిణీ చేశారు.

రైతులకు రు 4 లక్షల తక్కావీబుణాలు ఇచ్చారు. వ్యవసాయ బావుల త్రవ్వకానికి, పశుగ్రాసం, విత్తనాలు కొనుగోళ్లకు ఈ ఋణాలు ఇచ్చారు. ఇందుకుగాను అదనంగా రు 5 లక్షలు కేటాయించారు.

అనావృష్టి ప్రాంతాల్లో ప్రజలకు పనులు కల్పించడానికి ప్రభుత్వం వెంటనే వివిధ కార్యక్రమాలు చేపట్టింది.

కనిగిరి తాలూకాలో రు 10 లక్షల రూపాయలు ఖర్చు కాగల పనులు అమలు చేస్తున్నారు. పొదిలి తాలూకాలో రు 11 లక్షలు ఖర్చు కాగల 645 పనులు చేపట్టారు. దర్శి తాలూకాలో రు 8 లక్షలు ఖర్చు కాగల 425 పనులు చేపట్టారు. అనావృష్టి వల్ల కనిగిరి తాలూకాలో 170 పేద మంది, పొదిలి తాలూకాలో లక్ష మంది, దర్శి తాలూకాలో 126 పేద మంది ప్రజలు దెబ్బ తిన్నారు.

కరువు జిల్లాలో పంటల పరిస్థితి

రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ గ్విన్ వివరణ

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, జూలై 15: కర్నూలు జిల్లాలో పంటల పరిస్థితిపై తుది అంచనా వేయడానికి ఎరి మీదట వారాల పాటు జాగ్రత్తగా గమనించవలసి ఉంటుందని రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ జె. పి. ఎల్. గ్విన్ విన్న విన్న ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలియ జేశారు.

కర్నూలు జిల్లాలో కాలమాన పరిస్థితులను గురించి శ్రీ గ్విన్ విన్న ఇక్కడ పరిషత్ హాలులో జిల్లా అధికారుల అధికారుల అభిప్రాయాలను తెలుసుకొన్నారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. వి. సుబ్బరాజన్ కూడా పత్రికా గోష్ఠికి హాజరయ్యారు.

కడప— కర్నూలు కాల్వ, తుంగభద్ర దిగువ కాల్వల క్రింద నీటిసరఫరా ప్రారంభ మయిందని, పరిస్థితి మెరుగుపడుతున్నదని శ్రీ గ్విన్ చెప్పారు. అల్లగడ్డ, కోయిలకుంట్ల తాలూకాల్లో ఎర్రరేవడి భూముల్లో కొన్ని పైర్లు వేశారనీ, వాటికి వర్షం అవసరమనీ అయవల్సారు.

మార్కాపురం తాలూకాలోని ఎర్రగొండపాలెం గ్రామంలో మంచినీటి కొరత గురించి మార్కాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ దర్యాప్తు చేసి కలెక్టర్‌కు నివేదించాక తర్వాత తీసుకుంటారు.

జిల్లాలో ఆహార పరిస్థితి ఇంత వరకు సంతృప్తికరంగా ఉందని కలెక్టరు శ్రీ కె. వి. సుబ్బరాజన్ తెల్పారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని పక్కన గ్రామాలు తాగి ఎత్తున పక్కగ్రామం ఎగుమతులు జరుగుతున్న విషయం ఆయన ప్రస్తావించి పక్కగ్రామం ఎగుమతులను నివారించడానికి తర్వాత తీసుకోజాలమనీ, ఈ విధంగా పక్కగ్రామం ఎగుమతి జరిగినట్లయితే జిల్లాలో పరిస్థితి తారుమారు కావచ్చని ఆయన అన్నారు.

పంట్యాల, ఆదోని పట్టణాల్లో నీళ్ళు, కిరోసిన్ చిల్లర పద్ధతుల పంపిణీ మెరుగుపడుతున్నాయి. మేజర్ పంచాయితీ ప్రాంతాలకు నీళ్ళు కోటా పెంచాలనుకున్నారు.

అదనంగా వచ్చే ఆహార ధాన్యాలను, ప్రభుత్వ గిడ్డంగులకు నీళ్ళపంపిణీకి పనిచేయగలిగేటట్లు ఏర్పాటు చేసి జిల్లా మార్కెట్ కమిటీ తెలియజేసింది.

శ్రీశైలం, మార్కాపురం ప్రాంతాలకు ఆహార ధాన్యాల సరఫరాను రవాణా ఖర్చులు తగ్గించడానికి, ఆహార ధాన్యాలు నిల్వ చేయడానికి భవనాలు, గిడ్డంగులు కూడా అవసరమని తగిన చర్యలు జరిగాయి.

వంటవారుగా ఉన్నవారు అనేకులున్నారు.

వీరు ఇన్సిన్ ఆటలో మంచి నిపుణులు.

రాష్ట్ర వార్తలు

ఆరిట్లకట్టలో గ్రామ సహాయక శిక్షణ శిబిరం

అరట్లకట్ట, జూలై 16: కాకినాడ తాలూకా అరట్లకట్ట గ్రామంలో జూలై 1, 2, 3 తేదీలలో గ్రామ సహాయక శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.

శ్రీ మహమ్మద్ అసదుల్లాసాయిద్ (జిల్లా కలెక్టరు) శిబిరానికి ప్రారంభోత్సవము చేశారు. శ్రీ ఎస్.జి.పి.బి.కె. సత్యనారాయణ రావు (జిల్లాపరిషత్ చైర్మన్) అధ్యక్షత వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీ పసల వెంకట్రాజు ఏర్పాటుచేశారు.

40 మంది ఉత్సాహవంతులైన రైతులు మూడు రోజులపాటు వ్యవసాయము, నీరు పారుదల, పంచాయితీలు, సహకారము స్త్రీ సంక్షేమము, కుటుంబ నియంత్రణ అనుంశములపై శిక్షణ పొందారు.

జిల్లా వ్యవసాయాధికారి శ్రీ గులాం మహమ్మద్ షరీఫ్, లగ్రామసిస్టు శ్రీ ఎ. గోపాలకృష్ణ, సహకార సంఘ రక్షణాధికారి శ్రీ బి. శేషతారం, జిల్లా స్త్రీ సంక్షేమశాఖాధికారిణి శ్రీమతి నరోజిని శిబిరమునకు హాజరై వారి వారి సాంకేతిక విషయముల గూర్చి ఉపన్యసించారు. కరువు, దుర్గుణుర్గు గ్రామముల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు శ్రీ టి. సూర్యనారాయణ, శ్రీ కె. భాస్కరరావుగారలు ఆరోగ్యము, కుటుంబ నియంత్రణ అను విషయములపై మాట్లాడారు.

మండల వికాశాధికారి శ్రీ యం. బ్రహ్మానందరావు సింపోజియంకు సమన్వయ చేశారు. సమితి అధ్యక్షులు శ్రీ బిరుదు సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

మాచర్ల కళాశాల

మాచర్ల, జూలై 13: మాచర్లలో మాత్రంగా నెలకొల్పబడిన ప్రభుత్వ కళాశాల 15 తేదీ నుండి ప్రారంభం అవుతుంది. ప్రిన్సిపాల్‌గా నియామకము పి. డా. టి. ఎస్. పాల్ ఇక్కడ ది 5—7—66న చార్జి తీసుకున్నారు.

ప్రస్తుతం కళాశాల యీ సంవత్సరం పి. యు. సి. క్లాసులతో ప్రారంభ మవుతుంది. మొత్తం 320 మంది వరకు విద్యార్థులను చేర్చుకోవటానికి ప్రభుత్వం వారి అనుమతిచ్చారు.

ఇప్పటికే కప్పుడే 180 ధరఖాస్తులు వచ్చాయి. ఇంకారావచ్చునని అనుకుంటున్నారు.

పేటేరులో ఆంధ్రకేసరి చిత్రపటావిష్కరణ

రేపల్లె, జూలై 16: పేటేరుమార్కండేయ పేరర్చు కోఆపరేటివ్ సొసైటీలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశంపంతులు, శ్రీ ప్రగడ కోటయ్య (ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెస్ కార్యదర్శి) శ్రీ అక్కల కోటయ్య (గుంటూరు జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షుడు)ల చిత్రపటాలను శ్రీ నేతి వెంకటరమణ (రేపల్లె పురపాలక సంఘాధ్యక్షులు) ఆవిష్కరించారు. పిమ్మట సభకు శ్రీ నందం జగన్నాథరావు అధ్యక్షతవహించారు. సభానంతరము ఆహ్వానితులకు పౌరులకు అల్పాహారవిందు జరిపారు. సొసైటీ మేనేజరు శ్రీ జె. వి. కృష్ణమూర్తి వందనసమర్పణతో ఉత్సవం సమాప్తమైనది. (స్వ.వి.)

ఎమ్ ఎస్. రాఘవన్ కాలధర్మం

నెల్లూరు, జూలై 16: నెల్లూరు విఆర్. కళాశాల హైజీ ప్రిన్సిపాల్, శ్రీ ఎం.ఎస్. రాఘవన్, ఎం.ఎ. (ఆనర్స్), నిన్న ఉదయం ఇక్కడ స్వర్గస్థులైనారు. వీరి వయస్సు 67

దొంగతనంగా బియ్యం రవాణా నేరస్తులకు శిక్షలు

విజయవాడ, జూలై 14: ఎలమంచిలి జిల్లా ముప్పిడి శ్రీ కోకాగోవిందరావు దొంగతనంగా బియ్యం రవాణా చేసిన నేరానికి 8 మందికి 1 నెల కఠినశిక్ష విధించారు. మరొకరికి 2 నెలలు కఠిన శిక్ష విధించారు.

మరొకరికి రు 200 లు జరిమానా చెల్లించకపోతే 1 నెల జైలు శిక్ష లుంకొరికి రు 150 లు జరిమానా చెల్లించకపోతే 1 నెల జైలు శిక్ష విధించారు.

తూర్పు గోదావరి జిల్లానుండి విశాఖపట్టణం జిల్లాకుదొంగతనంగా రైలులో బియ్యం తీసుకుని వెళ్లుతుండగా వీరు పట్టుబడ్డారు.

విజయవాడ పోలీసు సి. ఐ. డి. ప్రత్యేకదళ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. పూర్ణచంద్రరావు లూదాడి నిర్వహించారు. 1965 డిసెంబరులో జరిగిన యీ దాడి ఫలితంగా పెట్టబడిన కేసు యిపుడు విచారణ జరిగి తీర్పు లువ్వబడింది.

చాటు సూర్కెట్టులో బియ్యం అమ్ముతున్న నేరానికి శ్రీ గోవిందరావు మరొకనికి కూడా 2 నెలలు కఠినశిక్ష రు 50 లు జరిమానా విధించారు. ఈ నేరాన్ని శ్రీ పి. పూర్ణచంద్రరావు దర్యాప్తు చేశారు.

రాజాసాగిసూర్యనారాయణరాజు ప్రతిజ్ఞ విరమణ

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జూలై 16: కాకినాడ కాంగ్రెస్ మహాసభలో తూర్పు గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళంజిల్లాలను ఒక ఆహారమండలంగా చేయమని పట్టుపట్టిన విశాఖజిల్లా అధ్యక్షులు శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజుగారు, వరి అన్నం ఈ జిల్లాలు మూడూ, ఒక ఆహార మండలంగా ఏర్పడేవరకు త్యజిస్తూ శ్రీ తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనంచేసి చేసిన ప్రతిజ్ఞను ప్రభుత్వం ఈ జిల్లాలు మూడింటినీ ఒక మండలంగా చేశారు గనుక ప్రతిజ్ఞను ఉపసంహరించుకున్నారు.

అరట్లకట్టలో రాజమండ్రి రోటరీ క్లబ్ సమావేశం

రాజమండ్రి, జూలై 16: ఇటీవల ఇక్కడ ప్రభుత్వ మూడవ తరగతి ఉద్యోగుల భవనంలో జరిగిన రోటరీ క్లబ్బు సాధారణ సమావేశంలో రెవరెండ్ రాల్ఫుస్పెర్బ్ జర్మనీలో 'మతముయొక్క స్థానము' గురించి ప్రసంగించారు. కాథలిక్కులూ, ప్రొటెస్టెంట్లలో బూథరన్ రిఫార్మేడ్ చర్చిలు ఉన్నవనీ, పశ్చిమ జర్మనీలో ఆదాయపుపన్ను మాటికి పదివంతులు చర్చి పన్ను వసూలుచేసి, ఆ విధముగా ఆర్థిక సదుపాయం చేస్తారన్నారు. తూర్పు జర్మనీలో ప్రజలు బహిరంగా ఇచ్చే విరాళాలపైనే చర్చి ఆధారపడి ఉన్నదన్నారు.

రోటరీ క్లబ్బుదాతలు నలుగురు విద్యార్థులకు పుస్తకాలు కొనుక్కొనేందుకు రు. 25 లు చొప్పున ఉపకార వేతనము ఇచ్చారు.

శ్రీ అల్లేపల్లి వాగీశ్వరరావు వందనసమర్పణ చేశారు. (స్వ.వి.)

జగ్గయ్యపేటలో సహస్ర ఘటాభిషేకము

జగ్గయ్యపేట, జూలై 16: ఈ ప్రాంతంలో వర్షాభావం ఏర్పడినందున, పశువులకు మేతలేక, నువ్వుపప్పుల్ని ఫలించు ఆశ కమతమందున పశువులేవుని ఆనుగ్రహము కొరకు ఈ గ్రామంలోని ఆలయములో సహస్రఘటాభిషేకము చేసారు. ఈ పరిపరి గ్రామాల్లో ఘటాభిషేకములకు గూడా నీరు దొరకక, దూరముగా ఉన్న బావులకు మోటార్లు పెట్టి ట్యూబులద్వారా లింగము మునుగునట్లు చేసి అభిషేకము చేసినారు.

మరికొన్ని చోట్ల గుడి ముందరకు ట్యూబుల ద్వారా తెచ్చి, అక్కడ నుంచి లోపికి బిందెలతో తెచ్చి సహస్ర ఘటాభిషేకములు వేదోక్త మంత్రములతో జరిపి నప్పటికీ వరుణ దేవుని అనుగ్రహము లభించ పందున ప్రజానీకము నిరాశపడినారు. ఎండ తీవ్రతకు పెద్దలు పిల్లలు పుక్కిరిబిక్కిరి అగుచున్నారు. ఎప్పటికీ కష్టములు గట్టెక్కునా యని భయంతనికి నిరంతరము ప్రార్థనలు జరుపుచున్నారు. (స్వ. వి.)

పేటేరులో ఆంధ్రకేసరి చిత్రపటావిష్కరణ

రేపల్లె, జూలై 16: పేటేరుమార్కండేయ పేరర్చు కోఆపరేటివ్ సొసైటీలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశంపంతులు, శ్రీ ప్రగడ కోటయ్య (ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెస్ కార్యదర్శి) శ్రీ అక్కల కోటయ్య (గుంటూరు జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షుడు)ల చిత్రపటాలను శ్రీ నేతి వెంకటరమణ (రేపల్లె పురపాలక సంఘాధ్యక్షులు) ఆవిష్కరించారు. పిమ్మట సభకు శ్రీ నందం జగన్నాథరావు అధ్యక్షతవహించారు. సభానంతరము ఆహ్వానితులకు పౌరులకు అల్పాహారవిందు జరిపారు. సొసైటీ మేనేజరు శ్రీ జె. వి. కృష్ణమూర్తి వందనసమర్పణతో ఉత్సవం సమాప్తమైనది. (స్వ.వి.)

ఎమ్ ఎస్. రాఘవన్ కాలధర్మం

నెల్లూరు, జూలై 16: నెల్లూరు విఆర్. కళాశాల హైజీ ప్రిన్సిపాల్, శ్రీ ఎం.ఎస్. రాఘవన్, ఎం.ఎ. (ఆనర్స్), నిన్న ఉదయం ఇక్కడ స్వర్గస్థులైనారు. వీరి వయస్సు 67

వర్షోదయం

రాజమండ్రి, జూలై 16: స్వాతివానకు ముత్యపు చిప్పలు ఎదురు చూసినట్లు వర్షం రావాలని అలమటిస్తూవున్న ప్రజానీకాన్ని గతరాత్రినుండీ దాదుడువాన ప్రారంభించడంతో ప్రాణాలు తెప్పరిల్లాయి. విచారముఖముతోవుంటూ వచ్చిన వ్యవసాయకుల ముఖములలో లుప్తిరేఖ కన్పించింది. కురిసిన వర్షం రెండు దుక్కులైనా లేక పోయినా దాదుడుగా పుండటంవల్ల నారుమళ్ళు జీవించే అవకాశం కల్గుచున్నదని అనుకొంటున్నారు. (స్వ. వి.)

కొత్తపేట పంచాయతీ ఉపఎన్నిక

5వ వార్డుకు శ్రీ విరిభద్రరావు ఎన్నిక

అంబాజీపేట, జూలై 16: తూర్పు గోదావరిజిల్లా కొత్తపేట మేజర్ పంచాయితీ 5వ వార్డు అభ్యర్థి శ్రీ అజ్జవరపు వెంకట్రావు రాజీనామాచేసిన కారణంగా ఉపఎన్నిక జరిగింది. ఈ పంచాయితీకి లోడ ఏకగ్రీవంగా అందరూ ఎన్నికకావడి ప్రభుత్వ బహుమతిని పొందారు. అప్పట్లో చాలామంది పోటీకి వచ్చి నేమ్నుపేపీ పీక్ శ్రీ సుబ్బరాజ ఇతరులు. కృషివలన పోటీనుండి విరమించుకున్నారు. చీపీవీ శ్రీ సుబ్బరాజ వర్గానికి చెందిన శ్రీ పలాది రామారావు అధ్యక్షుడుగా పంచాయితీ ఏర్పడింది.

5వ వార్డుకు జరిగిన ఉపఎన్నికలో సిద్ధంపెట్టి మాకరాజు మాజీ పంచాయితీ అధ్యక్షుడు శ్రీ దెందులూరి వీరభద్రరావు పోటీ చేశారు. శ్రీ దెందులూరి వీరభద్రరావుకు 195 వోట్లు, శ్రీ సిద్ధంపెట్టి మాకరాజుకు 50 వోట్లు వచ్చాయి.

శ్రీ వీరభద్రరావు ఎన్నికైనట్లు ఎన్నికను నిర్వహించిన కొత్తపేట సమితి పంచాయితీ విస్తరణ శాఖాధికారి శ్రీ పి. వెంకట్రామయ్య ప్రకటించారు.

హనుమకొండలో కొత్తగా 5 సిటీబస్సులు

మనపూరు హనుమకొండ మధ్యకూడి బస్సుసర్వీసు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 15: ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థకు చెందిన హనుమకొండ డిపోనుంచి జూలై 15 వ తేదీనుంచి విద్యార్థులు, ఉద్యోగుల సౌకర్యార్థం 5 ప్రత్యేకబస్సులను నడపడం జరుగుతున్నదని ఆర్. టి. సి. ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

ఈ బస్సులు కాక హనుమకొండనుంచి ములుగు మీదుగా మనపూరుకు, తిరిగి మనపూరునుంచి పరకాలమీదుగాహనుమకొండకు డిస్ట్రిక్టు సర్వీసుకూడా నిర్వహించబడుతున్నదని ఈ ప్రకటన తెలియచేసింది.

—:o:—

బి. వి. గురుమూర్తి

రాష్ట్ర రవాణా, కార్మికశాఖ మంత్రి శ్రీ బి.వి.గురుమూర్తి జూలై 19న విమానంలో ఢిల్లీ వెడతారు. జూలై 20, 21 తేదీలలో సమావారశాఖముంత్రుల సమావేశంలో పాల్గొంటారు. 22 వ హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

భారత్‌లో అమెరికన్ వ్యవసాయ నిపుణుల బృందాల పర్యటన

న్యూఢిల్లీ, జూలై 16: ఆహారోత్పత్తి అధికం చేయటంలో తోడ్పడటానికై అమెరికన్ నిపుణుల బృందాలు భారతదేశంలో పర్యటించనున్నాయి.

ఈ పదకొండు బృందాలలో మొదటివి ఈ సంవత్సరం సెప్టెంబరు నెలలో మదరాసు రాష్ట్రం వస్తుంది.

ఈ బృందాలలో నీటిపారుదల, విత్తనాల ఉత్పత్తి, ఎరువులు, పంటల తెగుళ్లకు చెందిన విషయాలపై నిపుణులు ఉంటారు. ఈ నిపుణుల ఎన్నిక అమెరికాలో అప్పుడే ప్రారంభమైనట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

కొత్త సంకరజాతి మొక్కల విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు పాలు ఇస్తుంటం వీరి బాధ్యతలలో ఒకటి. సంకరజాతి మొక్కలు రోగగ్రస్తులు కావటం లేక, కాకపోయిన కొంతకాలం అవంతరమ గింజలు మార్చటం అవసరముకాగలదు.

భారతీయ రైతులకు, శాస్త్రజ్ఞులకు మధ్య అనుసంధాన కర్తలుగా ఈ బృందాలు పనిచేయవచ్చునని అమెరికన్ నిపుణులు భావిస్తున్నారు. అమెరికన్ బృందాలు సరాసరి రైతులకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని అ సమస్యల పరిశోధనాలయాలకు వెళ్లి రైతుల సమస్యలను శాస్త్రజ్ఞులతో చర్చించగలరట.

గంగానదితీరంలో నీటిపారుదలను కనుగొనటానికై భూగర్భ నిపుణుల బృందాన్నికూడ పంపాలనిఅమెరికన్ అధికారులు యోచిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా బావులు త్రవ్వాలనే ప్రపంచబ్యాంకు పథకంతో ఈ బృందాలు సహకరిస్తాయి.

నీటిపారుదల సౌకర్యాలను గురించి ప్రదర్శనలు ఇచ్చేందుకు నీటిపారుదల నిపుణులు కూడ అమెరికా నుంచి త్వరలో ఇక్కడికి రాగలరు.

అమెరికన్ అధికారులు ఇంత భారీఎత్తున నిపుణుల బృందాలను పంపటానికి పట్టిన పథకం చేయటంలో ఒక కారణం ఇచ్చిడివున్నది. అమెరికాలో ఈ నీడు పంటలు సరిగా పండక పోవటం. వచ్చే సంవత్సరంకూడ కోటి టన్నుల ధాన్యాన్ని అమెరికాభారతదేశానికి సహాయంచేయటానికి పిలువజడమో అనే భయం వారిలో కలగటమే ఈ బృందాలు పంపటానికి కారణం.

వియత్నాంలో అమెరికన్ బాడులు

విజయవాడలో సిరసన

విజయవాడ, జూలై 16: వియత్నాంలో అమెరికా ప్రారంభించిన సామ్రాజ్య యుద్ధాన్ని తీవ్రంగా విరసిస్తూ, యుద్ధాన్ని జయప్రదంగా ఎదుర్కొనటానికి వియత్నాం ప్రజలకు సర్వవిధాలా భారత ప్రభుత్వం సహాయం చేయాలని కోరుతూ లూ రోజు యిక్కడ గాంధిబజార్ సెంటర్‌లో జరిగిన బహిరంగసభలో తీర్మానం జరిగింది.

మితవాద కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన జరిగిన యీ బహిరంగ సభలో వియత్నాంలో బాంబుల వర్షం కురిపించినందుకు అమెరికాను తీవ్రంగా విమర్శించారు.

అమెరికన్ చర్యనువిమర్శించటానికి హైదరాబాదులో జరిగిన ప్రదర్శనంపై పోలీసులు దుర్మార్గం జరిపించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా విరోధించారు.

ఈ సభలో శ్రీయుతులు కె. రాజగోపాలరావు, ఎస్. ఆర్. దాసరి, టి. వెంకటేశ్వరరావు ప్రసంగించారు.

మంత్రుల పర్యటన

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 15: పౌరసరఫరాల సంక్షేమమంత్రి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి జూలై 18 వ తేదీన నాగార్జునసాగర్ వెడతారు. మర్నాడు శ్రీశైలంవెళ్ళి అక్కడ కొలువుతీరాలకు ప్రారంభోత్సవం చేస్తారు.

20 వ తేదీకి రాజధానికి తిరిగి వెనుకొంటారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జూలై 25 వ తేదీన విమానంలో మద్రాసు వెడతారు. అక్కడినుంచి చిదంబరం వెడతారు.

27 వ తేదీన మద్రాసులో శ్రీకృష్ణ గానసభలో కుమారి చరణాల వర్మ పృథ్వీ ప్రదర్శనము అధ్యక్షతవహించి, 28 కి రాజధానికి చేరుకొంటారు.

** ఎనపటం **

మీతవ్యవహారాలకు: జులై 18సా. వారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. 19 మంగళవారము—ఉదయం గం. 6.48 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. ఉదయం గం. 10.12 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

వ్రయాదాలకు: జులై 18 సోమవారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. మధ్యాహ్నం గం. 12.37 వరకు దూమ్రయోగం మంచిదికాదు. తరువాత ధాత్రియోగం మంచిది. 19 మంగళవారము ఉదయం గం. 6.48 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. ఉదయం గం. 10.12 వరకు నక్షత్రం మంచిది. వర్జమానయోగం మంచిది. తరువాత మంచిదికాదు (అగ్నియోగం మంచిది.)

(వర్జ్యము:ను, దుర్ముహూర్తమును గమనించగలరు.)

జన్మదినఫలం: జులై 18—ఈ సంవత్సరం ప్రారంభంలో సామాన్యంగా ఉన్నా తరువాతి అన్ని వ్యవహారాలలో అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాల్లో మాతవాదకాశాలు లభిస్తాయి. ఆదాయంమాట ఎలాగవున్నా, అవసరానికి ఏదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. ఉద్యోగంలో మీకు ముమ్మడ

పాకిస్తాన్‌కు ఆయుధ సహాయ ప్రసక్తి లేదు

భారత్‌కు రష్యా హామీ

మాస్కో, జులై 16: పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం ఎక్కువ చేయాలని తాము కాంక్షిస్తున్నా, ఆయుధాల సహాయం అందచేసే ఆలోచన ఏదీ తమకు లేదని సోవియట్ యూనియన్ భారత్‌కు స్పష్టంగా హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నదని పి టి ఐ విలేఖరి బి ఆర్. బాట్స్ తెలియచేస్తున్నారు.

సోవియట్ పైనిక ప్రతినిధివర్గం మాస్కో పర్యటన సందర్భంలో ఆయుధ సహాయం గురించి ఒప్పందం ఏమీ జరుగలేదు.

భారత్, పాక్ సంబంధాలు స్నేహ సహకారాల ప్రాతిపదికన్నా సంపాదాలని సోవియట్ యూనియన్ అభిలషిస్తున్నది. భారతదేశం స్వేచ్ఛపై ఆధారపడి ఆ దేశం ప్రదర్శించాలని సోవియట్ వాయకులు భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్ పైనిక ప్రతినిధివర్గం మాస్కో పర్యటన సందర్భంగా ఆయుధాల సహాయం గురించి ప్రస్తావించినట్టు, పాకిస్తాన్‌లో పరిశ్రమలను అభివృద్ధిపరచని, భూమును ప్రజల ఆర్థికాభివృద్ధికి వినియోగించటం యుక్తమని సోవియట్ వాయకులు వారికి తెలియజేశారు. ఆయుధాలపై వ్యయం దుర్వినియోగం చేయరాదని కూడా వారికి రష్యా వాయకులు సలహా ఇచ్చారు.

సమితిలో కాశ్మీర్ ప్రస్తావనరాకుండా కృషి

పాక్‌కు సబ్బచెప్పాలని పశ్చిమరాజ్యాల యత్నం

న్యూఢిల్లీ, జులై 16: భద్రతామండలిలో గానీ, సమితి సర్వప్రతినిధి సభలో గానీ కాశ్మీర్ సమస్యను ప్రస్తావించడంవల్ల ఎటువంటి ప్రయోజనం లేదని పాకిస్తాన్‌కు సబ్బిచ్చి, తిరిగి అదేపని అ దేశం ప్రదర్శించాలని సోవియట్ వాయకులు భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్ పైనిక ప్రతినిధివర్గం మాస్కో పర్యటన సందర్భంలో ఆయుధాల సహాయం గురించి ప్రస్తావించినట్టు, పాకిస్తాన్‌లో పరిశ్రమలను అభివృద్ధిపరచని, భూమును ప్రజల ఆర్థికాభివృద్ధికి వినియోగించటం యుక్తమని సోవియట్ వాయకులు వారికి తెలియజేశారు. ఆయుధాలపై వ్యయం దుర్వినియోగం చేయరాదని కూడా వారికి రష్యా వాయకులు సలహా ఇచ్చారు.

యు. పి. ట్రక్కు ఆపరేటర్ల సమ్మె విరమణ

లక్నో, జులై 17—ఉత్తర ప్రదేశ్ ట్రక్కు ఆపరేటర్ల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య, ఆపరేటర్ల కోరికలలో కొన్నింటిని పైనా అంగీకారం కుదిరిన ఫలితంగా, 16 రోజులుగా సాగుతున్న సమ్మె విరమించబడింది.

నేటినుంచి తిరిగి ట్రక్కుల రవాణా ప్రారంభమవుతున్నది.

సమ్మెవల్ల పన్ను రద్దు, రోడ్డు పన్ను తగ్గింపు, ట్రక్కులలో పనుకునే సరకుల పరిమితి పెంచింపు, ట్రక్కులు పడే ప్రాంతం విస్తరణ కోరుతూ వారు సమ్మె జరిపారు.

ప్రజా వాహనాల సమస్యా బేషరతుగా సమ్మె విరమించినదనీ, ఆపరేటర్ల కోరికలను పరిశీలించి వాటిలో కొన్నింటికి ప్రభుత్వం అంగీకరించిందని రాష్ట్ర రవాణా శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ కోరికలను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీ, రవాణా మంత్రి, రవాణా శాఖ కమిషనర్ తమ కోరికలను అత్యంత సానుభూతితో పరిశీలించారని ఆపరేటర్ల సమస్యా కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ జి. సి. హూజా చెప్పారు.

1000 మంది యు. పి. కమ్యూనిస్టులకు కాంగ్రెస్ సభ్యత్వం

అజాంఘర్, జులై 16: నిన్న ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీ అధ్యక్షతన జరిగిన ఒక సమావేశంలో వెయ్యిమంది కమ్యూనిస్టులకు కాంగ్రెస్‌లో సభ్యత్వం ఇచ్చారు. ఈ సమావేశం ఇక్కడకు 12 మైళ్లు దూరంలోగల మహమ్మదాబాద్‌లో జరిగింది.

కాంగ్రెస్‌లో చేరినవారిలో కాపువర్గానికి శ్రీ చంద్రజిత్ యాదవ, శ్రీ నరసింగ్‌రాయలు కూడా ఉన్నారు. శ్రీ చంద్రజిత్ యాదవ శాసనసభలో ఇదివరకు కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడుగా ఉండేవారు.

ప్రజాసోషలిస్టు పార్టీ ఎన్నికల లక్ష్యం

11 వందల అసెంబ్లీ స్థానాలు

పాట్నా, జులై 16: ప్రజా సోషలిస్టు పార్టీ దేశవ్యాప్తంగా 11 వందల అసెంబ్లీ స్థానాలకు 140 లోక్‌సభ స్థానాలకు రానున్న ఎన్నికలలో అభ్యర్థులను నిలబెడుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమభాసిన్ ఇక్కడ ప్రకటించారు.

పార్టీ ప్రధాన లక్ష్యాలు ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్, ఒరిస్సా, మహారాష్ట్ర, గుజరాత్ ఆయన విశేషాలను చెప్పారు.

న్యూఢిల్లీ, జులై 17: బెంగుళూరులో ప్రభుత్వ యాజమాన్యాన నడుస్తున్న భారత్ పెట్రోలియం పరిశ్రమ సంస్థ ఈ ఏడాది తొంభయి లక్షల రూపాయల నిలువైన పెట్రోలును, ఇతర పరికరాలను ఎగుమతిచేయగలదని భావించబడుతున్నది.

ఆనందం ఎన్నిక: పలువురి హరం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 16: శాసనమండలి ఉపాధ్యక్షులుగా శ్రీ మూసీపూడి ఆనందం నేడు తిరిగి ఎన్నికైనారు.

ప్రత్యర్థులెవరూ లేనందున శ్రీ ఆనందం ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారని అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రకటించారు.

శ్రీ ఆనందం ఎన్నికపట్ల, అన్ని పక్షాల సభ్యులు పంతొమ్మిది వ్యక్తపరచి, వివిధ హోదాలలో ముప్ఫయిగా లోగడ శాసనమండలి ఉపాధ్యక్షులుగా శ్రీ ఆనందం బహుముఖ సేవను సభ్యులు కొనియాడారు.

అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అభినందన తెలుపుతూ ఉపాధ్యక్ష పదవి పోటీకి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ ఆనందంను నిలబెట్టినందుకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డినికూడా అభినందించారు. శ్రీ ఆనందం ఎన్నికను ప్రతిపక్షాలు మర్యాదించినందుకు ప్రతిపక్షాలనుకూడా శ్రీ బ్రహ్మయ్య అభినందించారు. ముఖ్యమంత్రి తమ అభినందనలు తెలియజేస్తూ కావించిన ప్రసంగంలో బుజ్జగింపులకు చిత్తశుద్ధికి, విపక్షపాతంగా సభా వ్యవహారాలను నిర్వహించే విషయంలోను శ్రీ ఆనందంది పెట్టినది పేరని శ్లాఘించారు.

ఈ కీలకసంధర్భాన ఆయనకు ప్రతిపక్షాలవారి విశ్వాసాన్ని అభిమానాన్ని చూరగొన్నారని పేర్కొన్నారు. శాసనసభ కాంగ్రెసుపార్టీ కార్యదర్శిగా గాని ఇంకా రాష్ట్రమునకు సంబంధించిన అనేక ఇతర వ్యవహారాలలోను శ్రీ ఆనందం తమకు పెంతో తోడ్పడ్డారని శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు. ఎన్.జి.ఓలు ఇటీవల సమ్మె జరుపుటకు బెదరింపులు జరిపిన సందర్భంలో చాలా పాటించటంలో శ్రీ ఆనందం ప్రధానపాత్ర వహించారు. ముందుముందు ప్రజాస్వామిక మార్గాలను విలబెట్టటంలోను, మండలి వ్యవహారాల నిర్వహణలోను ఇదేవిధమైన దక్షతను అయన చూపగలరని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి అభిభాషించారు.

శ్రీయుతులు వి.పి. రామారావారి (ఉపాధ్యాయ నియోజకవర్గం) నుక్కుం మొహియుద్దీన్ (కమ్యూనిస్టు మితవాది), తివిరికొండ దయ్య చౌదరి (స్వతంత్ర), ఎన్. రామకృష్ణయ్య (ఉపాధ్యాయ) ఎన్. మాలకొండారెడ్డి (కాంగ్రెసు) పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ టి.వి. రాఘవులు, డాక్టర్ టి. కనకరాజ (కాంగ్రెసు) పవన మూర్యనంద్రరావు (నామినేటెడ్), ఎన్. సోమయాజులు, ఎన్. శంకరరావు (కాంగ్రెసు) డాక్టర్ జాజిదేశెం (కాంగ్రెసు), పి. శ్రీరామమూర్తి (ఉపాధ్యాయ) కె. కోటిరెడ్డి (కాంగ్రెసు)కూడా ఆనందంను అభినందిస్తూ ప్రసంగాలు చేశారు.

శ్రీ రామారావారి ఇలా అన్నారు: సభా కార్యక్రమాలు విప్పికిక్కినంగా నిర్వహించటానికి కృషిచేశారు. అదేవిధంగా ముందుముందు కూడా ఉపాధ్యక్షులుగా శ్రీ ఆనందంగారు సభా వ్యవహారాలు నిర్వహించుతారని ఆశిస్తున్నాను.

శ్రీ మాలకొండారెడ్డి: అధ్యక్ష స్థానంలో ఉన్నంతవరకు పార్టీలను దృష్టిలో ఉంచుకోకుండా నిష్పక్షపాతంగా శ్రీ ఆనందం సభా వ్యవహారాలు నిర్వహిస్తారని తమకు పంపూర్ణ విశ్వాసం ఉన్నదనీ, ప్రస్తుత దేశంలో నదనీ వ్యామోహం ప్రబలిపోయిందనీ, "అధికారంలో ఉన్నవారు నదులుకోటానికి ఇష్టపడరు. లేనివారు అధికారంలోకి రావటానికి అభిలషిస్తారు" అనీ, కొందరినీ చూస్తే ప్రళయం ఏదయినా వస్తే తప్ప నదవని పరిస్థితి మోహనినిస్తుందనీ, "అయితే శ్రీ ఆనందం అటువంటివారుకారని విశ్వాసం ఉన్న"దనీ అన్నారు.

శ్రీ రామారావులు మాట్లాడుతూ, శ్రీ ఆనందం మండలి సభ్యునిగాను, ఉపాధ్యక్షునిగానూ తిరిగి ఎన్నికకావటం ముఖ్యమంత్రికి "పరోక్ష విజయం చిహ్నం" అని పేర్కొన్నారు.

ప్రళయంలకు సూచనమిస్తూ, ఏ రాజకీయ సిద్ధాంతానికైనా చెందినా, వ్యక్తిగత అభిప్రాయాలు కలిగివున్నా అధ్యక్ష స్థానంలో ఉన్నంతవరకూ తాము వ్యాయంగా, నిష్పక్షికంగా గతంలో వ్యవహరించామనీ, ముందు ముందుకూడా అలావుండేందుకు సభ్యులు తమ సహకారవ్యవహారాలను అందజేస్తారని ఆశిస్తున్నామనీ శ్రీ ఆనందం అన్నారు.

రూపాయి విలువ తగ్గింపు ఫలితాలు - పరిణామాలు

ఢిల్లీలో ఉన్నతస్థాయి సమాలోచనలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, జులై 17: ఈ నెల 25వ తేదీనుండి జరిగే పార్లమెంటు సమావేశం ప్రారంభ దశలో, ప్రభుత్వము రూపాయి మారకం విలువ తగ్గింపుపై చర్చను ప్రారంభించదలచినట్లు తెలుస్తున్నది.

రూపాయి మారకం విలువతగ్గించి నందుకు ప్రభుత్వంపై అభిశంసన తీర్మానాన్ని తీసుకు వచ్చేందుకు ప్రతిపక్షాలన్నీ సమిష్టిగా ప్రయత్నిస్తున్నాయి. అయితే, ప్రభుత్వమే రూపాయిమారకం విలువ తగ్గింపుపై చర్చను ప్రారంభించదలచినందువల్ల ప్రతిపక్షాల ప్రయత్నం ప్రక్క దోవన పడుతుందనుకుంటున్నారు. ఇలా అని విశ్వాసరాహిత్య తీర్మానము ఉండదని కాదు. ఎందుకంటే ప్రతిపక్షాలవారు కాట్నా దేనికు ధరల పెరుగుదల, బంధీలు, కరువు పరిస్థితులు మొదలైనవి తగినన్ని అంశాలు ఉన్నాయి. ప్రతిపక్ష సభ్యులేగాకుండా కాంగ్రెసు సభ్యులుకూడా ప్రధానంగా శ్రీ అశోక్‌మెహతా తాను విమర్శించవచ్చు.

ఈ నెల 19వ తేదీన ఇక్కడ జరుగనున్న ముఖ్యమంత్రుల సమావేశానికి ప్రాధాన్యత ఉంటుంది. ఎందుకంటే అప్పుడే కాంగ్రెసు కార్యవర్గ సమావేశంకూడా జరుగుతుంది. కార్యవర్గ సమావేశంలో రూపాయి మారకం విలువ తగ్గింపుపై చర్చ జరుగుతుంది, రూపాయిమారకం విలువ తగ్గింపు తరువాత అర్థికమ్రువ క్రమశిక్షణను గురించి ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రధానంగా చర్చిస్తారు. ఎందుకంటే దేశంలో పాలుగా వంతు రాష్ట్రాలు తమకు పడిన లోటును తీర్చు కొనే విముత్తను కేంద్రంనుండి రు. 90 కోట్లు తీసుకున్నవి. దీనికితోడు కరవు ప్రాంతాలలో సహాయకార్యక్రమాలకు కేంద్రం రు. 30 కోట్లు ఇచ్చింది.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల బడ్జెట్‌లలో ఆదాయ వ్యయాలు సమానంగా లేకపోతే, ఉత్పత్తేతర కార్యక్రమాలకు కోత పెట్టవలసివస్తుంది. అప్పుకోసారి తగ్గించకపోతే రూపాయిమారకం విలువ తగ్గింపుకు అర్థమంటూ ఉండదని, ఆర్థికమంత్రి తన వైఖరిని స్పష్టంచేశారు. ఆయన అభిప్రాయమును దేశంలోని మేధావులుకూడా బలపరిచారు.

ఇక్కడ 10 శాతం తగ్గించాలంటూ పూరకే మాట్లాడుతున్నారుకాని ఖచ్చితమైన ఫలితం కనిపించడంలేదు.

మరొకవైపు ఖర్చును తగ్గించే ప్రయత్నాలన్నీ వచ్చే ఎన్నికలపైన ఆధారపడి ఉన్నాయి.

ప్రధానమంత్రి తమ మంత్రివర్గ సహచరులకు కుంటున్న ముఖ్యమంత్రులు అర్థికమ్రువ క్రమశిక్షణను, అనుసరించక పోవడమ్ము తన విశ్లేషణాన్ని అనులరిపేందుకు కేంద్రం బలంగాలేదు. చాలా బహిరంగంగా ఉంది.

ధరల స్థిరీకరణకు గట్టి చర్యలు

తూర్పుమండల రాష్ట్రాలకు నందా విజ్ఞప్తి

రాంచి, జులై 16: ధరలను స్థిరీకరించటానికి గట్టి చర్యలు తీసుకొని, అక్రమనిల్వలు చేసేవారిని కటినంగా శిక్షించాలని వేరు దేశవ్యవహారాలమంత్రి శ్రీ నందా తూర్పు మండలంలోని రాష్ట్రప్రభుత్వాలను కోరారు.

అక్రమనిల్వలుచేసేవారివలన జీవనుగడకే ముప్పు వాటిల్లుతున్నదని, తూర్పుమండలం రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశానికి అధ్యక్షతవహిస్తూ శ్రీ నందా అన్నారు.

వాణిజ్యద్రోహుల చర్యలను, మిజో కొండజాతులవారి చర్యలను అయన విశదంగా వివరిస్తూ, శాంతికి ద్రోహంచేసే వీరిని ఏ ప్రభుత్వము సహించజాలదని అన్నారు.

వివిధ రాష్ట్రప్రభుత్వాలు వ్యవసాయోత్పత్తి, పారిశ్రామికోత్పత్తి మొదలైనవాటిలో జరిగిన కృషిని అయన సమీక్షిస్తూ, అవి కొన్ని ఫలితాలను సాధించకపోవటానికి కారణాలను గురించి వివరణ జరపాలని అన్నారు. ఈ మండలంలో మూడవ ప్రణాళికలో నిర్ణయించిన 55.2 లక్షల టన్నుల ఆహారోత్పత్తి లక్ష్యం సాధించబడినది. అయితే కొన్ని చోట్ల పారుదల వసతులమీద ఆధారపడి పండించే పంటలు తగ్గిపోయినవి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గిపోతుందని అయన అన్నారు.

ఈ మండలంలో ఇనుము, ఉక్కు, బొగ్గు, సిమెంటు, ఎరువుల పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయని, ఈ పరిశ్రమలు ఇంకా పెరగవలసి ఉన్నద

వియత్నాంపై

చర్చలకు హనోయ్ అంగీకారం అవసరం

సోవియట్ రష్యా వైఖరి: ఇందిర వివరణ

మాస్కో, జులై 17:

హనోయి అంగీకారంలేనిదే వియత్నాం శాంతి చర్చలు అసాధ్యమని సోవియట్ ప్రభుత్వం అభిప్రాయపడిందని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న ఇక్కడి తెలియజేశారు.

క్రెమ్లిన్ మందు పడకు ఉత్తర వియత్నాంపై బాంబులదాడి నిలిపివేయడమని తాము భావిస్తున్నామని ఆమె ఇక్కడ పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

"మా కృషివల్ల మా యత్నాలవల్ల అంతా కొలం వ్యక్తంచేస్తున్నారు. అయితే ఈ సమస్య ఉత్తర వియత్నాంకు సంబంధించినది కనుక ఎమెనంటే ప్రతిపాదనలపై రష్యా అభిప్రాయం తెలియజేయడానికి ముందు ఉత్తర వియత్నాం ప్రజలు వాటిని అంగీకరించాలన్నది సోవియట్ వైఖరి అని విదితమవుతుంది" అన్నారామె.

వియత్నాంపై మళ్లీ జెనీవా సభ ఏర్పాటుకు రష్యా సమ్మతించేయడం శ్రీమతి ఇందిరాగాంధీ విధులలో వారని ఇంతకుముందు క్రిక వార్తలను ఇది ధృవపరుస్తున్నది.

వియత్నాంపై అమెరికా బాంబుల దాడి కొనసాగుతున్నందున సోవియట్ వైఖరి నిరోధించడానికి భారత్ చర్యలు తీసుకొన్నదా? అని సోవియట్ విదేశీ ఒకరు ప్రశ్నించగా, శ్రీమతి గాంధి సమాధానమిస్తూ "మేము ఏ విధంగా చర్యలు తీసుకోగలం? మేము చేయగలిగినది విజ్ఞప్తిమాత్రమే. మేము అమెరికాకు విజ్ఞప్తి చేశాము. ఢిల్లీనుంచి ఇక్కడకు రావడానికి ముందు రేడియోలో ప్రసంగిస్తూ మేము పై విజ్ఞప్తికి చేశాము" అని అన్నారు.

మరో ప్రశ్నకు శ్రీమతి గాంధి సమాధానమిస్తూ, జెనీవా ఒప్పందంపై దానికి అత్యవసమైన పరిష్కార మార్గమని భారత్ విశ్వసిస్తున్నదన్నారు.

"హనోయ్‌కి పోలండ్ పూర్తి మద్దతు"

వార్సా, జులై 16: ఉత్తర వియత్నాంకు పోలండ్ అన్నివిధాల సహాయపడుతుందని, వియత్నాంలో యుద్ధం చేయడానికి అనేక పోలిష్ వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని పోలండ్ డిఫెన్స్ మంత్రి వాయకుడు శ్రీ వ్లాడిస్లా ప్రకటించారు.

ఉత్తర వియత్నాంకు పోలండ్‌నుంచి ఆయుధాల సరఫరా ప్రారంభమైనదనికూడా ఆయన తెలిపారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా దాడులు

రష్యాకు ముందు తెలుసుకున్న వార్తలపై టాస్ ఖండన

మాస్కో, జులై 16: హనోయ్, హైఫాంగ్ నగరాల శివార్లలో అమెరికా విమానాలు జరిపిన బాంబులదాడిని గురించి రష్యాకు ముందుగానే తెలుసునని ప్రచారమైన వార్తలు ఖండించడానికి తనకు అధికార మివ్వబడిందని సోవియట్ వార్తా సంస్థ టాస్ నిన్న ప్రకటించింది.

అమెరికన్‌లు పెగిస్తున్న ఈ ప్రచారంతో చేతులు కలిపి, చైనా విదేశాంగ మంత్రి చెన్‌యీ వియత్నాంలో ఘాతుక కృత్యాలు పెగిస్తున్న అమెరికన్ సామ్రాజ్య వాదులకు చేయూతనిస్తున్నారని టాస్ విమర్శించింది.

అమెరికన్ పైలట్లపై విచారణ జరపవద్దు

హనోయ్‌కి ఉథాంట్ విజ్ఞప్తి

సమితికార్యాలయం, జులై 16: ఉత్తర వియత్నాంలో యుద్ధ ఖైదీలుగా పట్టుబడిన అమెరికన్ పైలట్‌లను యుద్ధ నేరస్తులుగా విచారించవలదని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఉత్తర వియత్నాంకు విజ్ఞప్తి చేశారు.

ఉత్తర వియత్నాం అమెరికా ఖైదీలను యుద్ధ నేరస్తులుగా విచారిస్తే పరిణామం విస్తృతమై మూడవ ప్రపంచయుద్ధంగా మారే ప్రమాదం ఉన్నదని ఒక ప్రకటనలో ఆయన హెచ్చరించారు.

అమెరికన్ పైలట్‌లను యుద్ధ నేరస్తులుగా విచారించేందుకు హనోయ్ సన్నద్ధమవుతోందని తెలుస్తున్నది. అమెరికన్ పైలట్లను ఇలా విచారణ జరిపితే అతి తీవ్ర పరిణామాలను విడుచుకోవలసి వస్తుందని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ రస్క్ హెచ్చరించారు.

:o:

యుగోస్లావియాతో భారత్ ఒప్పందం

న్యూఢిల్లీ, జులై 16: రూపాయిమారకం విలువ తగ్గింపుతర్వాత, భారత యుగోస్లావియా దేశాలు నేడు ఒక కొత్త వాణిజ్య ఒప్పందాన్ని చేసుకొన్నాయి.

తూర్పుయూరప్ దేశాలతో భారత్ చేసుకొన్న ఒప్పందాలలో ఇది రెండవది. మొదటి ఒప్పందం గతవారంలో పోలండ్ యూనియన్‌తో జరిగింది.

డాలర్లలో చెల్లింపు పద్ధతి

భారత నాయకులకు యిష్టమే

అమెరికా వ్యవసాయమంత్రి ప్రకటన

బొంబాయి, జులై 16: అమెరికా పరపరచేస్తున్న ఆహారధాన్యాలకు డాలర్లలోనే విలువ చెల్లించాలనే కొత్త పద్ధతి భారతీయ నాయకులకు ఆమోదయోగ్యంగా ఉన్నదనీ, ఈ పద్ధతి విస్తృత ప్రయోజనాత్మకంగా కనపడుతున్నదని వారు చెప్పారని నేడు అమెరికా వ్యవసాయమంత్రి శ్రీ ఫ్రీమన్ అన్నారు.

పి.ఎల్. 480 ఒప్పందంక్రింద ఆహార ధాన్యాల సరఫరాకంటే కొత్త పద్ధతిలో ఆహార ధాన్యాల సరఫరా అనేక దేశాలకు ఆమోదయోగ్యమైందని నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ ఫ్రీమన్ చెప్పారు.

అమెరికా కొత్త పద్ధతి ప్రకారము పనిచేయుం పొందే దేశాలు తమ మారక ద్రవ్యంలో గాక దీర్ఘకాలిక ప్రాతిపదికపై అమెరికాకు డాలర్లలోనే ధాన్యం విలువ చెల్లించాల్సి వస్తుంది.

తాము ఈ పద్ధతి గురించి భారతీయ నాయకులతో చర్చించామని శ్రీ ఫ్రీమన్ చెప్పారు. పి.ఎల్. 480 ఒప్పందం ప్రకారం అయితే భారతదేశంలో రూపాయి విలువలు విశేషంగా పెరిగిపోతున్నాయని, దీనివలన దేశములో ఆర్థిక రాజకీయ సమస్యలు తలయెత్తుతాయని భారత నాయకులని అన్నారని శ్రీ ఫ్రీమన్ చెప్పారు.

కొత్త పద్ధతి వలన ఆయా దేశాలలో డాలర్ల నిల్వలు పెరుగుతాయి. పిటిని ప్రయోజనకారిగా దీర్ఘకాలిక ప్రాతిపదికపై వినియోగించవచ్చు అని ఆయన పేర్కొన్నారు.

కొత్త ఏర్పాటులో మినహాయింపులకుగల అవకాశాలను శ్రీ ఫ్రీమన్ వివరిస్తూ ఘాతుకం, ఘోర అగ్ని ప్రమాదంవంటి సంఘటనలు జరిగినప్పుడు అవసరమైన ఆహారధాన్యాలను అమ్మకానికి కాకుండా, పూర్తి బహుమతిగా తరలించడం జరుగుతుందన్నారు. అయితే భారత దేశంలో వంటి క్లిష్ట పరిస్థితులవల్ల కోటి టన్నుల ఆహార ధాన్యాలలోటు రావటం ఈ మినహాయింపులోనికి రాదనీ, అలాంటి పరిస్థితులను తట్టు కొనేందుకు ఎలా ఏ సహకారాలను అమలు చేయవచ్చునో అన్నారు.

బడుగు దేశాలలో వ్యవసాయంపై అశ్రద్ధ

వెనుకబడిన దేశాలలోవ్యవసాయాభివృద్ధికి సంబంధించిన కృషి పట్ల అమెరికా ఆందోళన చెందు అని వస్తున్నదంటూ, ఏ దేశానికైనా సహాయం చేయడం ఆ దేశాల కృషిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈ దేశాలలో గత పది సంవత్సరాలలోను వ్యవసాయానికి కాక, పారిశ్రామికాది రంగాలకు అధిక విధులను వినియోగిస్తున్నారని శ్రీ ఫ్రీమన్ అన్నారు. ఇప్పుడీ పరిస్థితి మారుతున్నదనీ, అవాంఛనీయమైన క్లిష్ట ఆహార పరిస్థితి ఏర్పడిందనీ అన్నారు. ఇప్పుడిది అంతర్జాతీయ సమస్య అయిందనీ, ఆహారోత్పత్తి శీఘ్రంగా అభివృద్ధి చెందకపోతే, ప్రపంచ వ్యాప్తంగా క్షామం ఏర్పడే ప్రమాదం ఉన్నదనీ చెప్పారు. అందువల్ల తమ సహాయం పొందే దేశాలను ఆహారోత్పత్తిని అభివృద్ధి చేయాలనీ ఒత్తిడి చేయగలమన్నారు.

భారత్‌లో ఎరువుల సమస్య

ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, భారత దేశంలో ఇప్పుడు వ్యవసాయానికి ముఖ్యంగా ఎరువులను సమంజసమైన ధరలకు అందజేయాలనీ, లేకపోతే ఇక ముందు తగినంతగా ఆహార ధాన్యాలు ఉండవనీ అన్నారు.

భారత ప్రభుత్వ కొత్త ఎరువుల విధానం కొంతవరకు ప్రోత్సాహకరంగానే ఉన్నదని తాము విశ్వసిస్తున్నామన్నారు. భారత దేశంలో ఎరువుల కర్మాగారాల స్థాపన విషయమై సంప్రదింపులు జరపడానికి అమెరికాకు భారత అధికార బృందం వచ్చిందనీ, పిరి ప్రతిపాదనలకు ప్రత్యుత్పాదకరమైన సమాధానం వచ్చిందనీ అయన అన్నారు. అమెరికాలో ఎరువుల ఫ్యాక్టరీలన్నీ ప్రయివేట్ రంగంలోనే ఉన్నాయనీ, ప్రయివేట్ రంగం ఎక్కువ సమర్థవంతంగా పని చేస్తుందన్నది తమ అనుభవమనీ పరిశీలించి కొన్ని ప్రశ్నలకు జవాబుగా చెప్పారు.

భారత దేశంలో ఎరువుల ఫ్యాక్టరీలను స్థాపించే విషయంలో భారతదేశం వెళ్లి, ఆ దేశ ప్రభుత్వంతోను, అధికారులతోను అన్నిధాలా సహకరించవలసిందని అమెరికా ప్రభుత్వము, వ్యక్తిగతంగా తాము అనేక ఎరువుల పరిశ్రమల యజమానులను కోరామన్నారు.

ఎరువుల కంపెనీల వారు సహజమైన దృక్పథంతో భారతదేశం సమ్రాజ్యం తమకు మిమ్ముకంటేదనీ, వ్యాపార సంస్థలు కొంతలాభం చేసికొనే ఉద్దేశంతోనే వస్తాయనీ అయన అన్నారు.

వ్యవసాయానికి ముఖ్యమైన నీరు తమ దేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో కొరతగా ఉన్నదనీ, ఈ విషయంలో భారత్ సంపన్న దేశమనీ, ఈ దేశంలోని వనరులను ఉపయోగించుకొనడంలో పటిన పద్ధతులను అభివృద్ధి చేసేందుకు వచ్చే అక్టోబర్‌లో తమ దేశంనుంచి ఒక బృందం వస్తుందనీ శ్రీ ఫ్రీమన్ తెలిపారు.

అమెరికా వ్యవసాయమంత్రి శ్రీ ఆర్విల్ ఫ్రీమన్ నేడు ఢిల్లీ నుంచి ప్రత్యేకవిమానంలో ఇక్కడికువచ్చారు.

ఆయనవెంట కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ కూడా వచ్చారు.

శాంతాక్రజ్ విమానాశ్రయంలో వారికి మహారాష్ట్ర పౌరసరఫరాలమంత్రి శ్రీ పి. కె. సావంత్, రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి శ్రీ ఎ. యు. షేక్ స్వాగతం ఇచ్చారు.

తాష్కెంట్ ఒప్పందం అమలులో పాక్ భారతదేశాల కృషి

అఫ్ఘనిస్థాన్ ప్రధాని ఆశాభావం

కాబూల్, జులై 16: తాష్కెంట్ ఒప్పందం అమలులకు భారత, పాకిస్తాన్‌దేశాలు రెండూ కృషిచేయగలవనీ తాము ఆశిస్తున్నామనీ అఫ్ఘన్ ప్రధాని శ్రీ మైవాండ్వాల్ నిన్న ఇక్కడి పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు.

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌తో చర్చ అనంతరము, ఉభయులూ పత్రికా ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నారు.

వియత్నాం సమస్యకు పరిష్కారమార్గం కుదుర్చుకోదని, భారత, అఫ్ఘన్‌దేశాలు రెండూ భావిస్తున్నాయన్నారు.

:o:

భారత్‌కు వచ్చేందుకు గఫార్‌ఖాన్ వైముఖ్యం

ఉపరాష్ట్రపతి వివరణ

న్యూఢిల్లీ, జులై 16: ఖాన్‌అబ్దుల్‌గఫార్ ఖాన్ ఆరోగ్యం తాముహించినదానికన్నా బాగున్నదని అఫ్ఘనిస్థాన్‌లో పర్యటించి యిక్కడకు నిన్న తిరిగివచ్చిన తర్వాత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ చెప్పారు.

శ్రీ గఫార్‌ఖాన్ భారతదేశానికి ఎప్పుడు వచ్చినా స్వాగతం యిస్తామనీ, కాని తమకు పని ఉన్న చోటనే ఉండాలని అయన భావిస్తున్నారనీ ఉపరాష్ట్రపతి చెప్పారు. తమ ప్రజలకు సేవ చేయాలన్న శ్రీ గఫార్‌ఖాన్ దీక్ష అకుంఠితమైనదనీ, సంఘ సేవకు అధిక కాలాన్ని వినియోగించాలని ఆయన అభిలషిస్తున్నారనీ చెప్పారు.

మనపట్ల ఆయనకు గల ఆదరాభిమానాలు అందరికీ తెలిసినవేనని కాని మనపై ఏర్పాటు చేయడానికి ఆయనకు కొన్ని కారణాలు ఉన్నాయనీ శ్రీ జాకీర్‌హుస్సేన్ అన్నారు.

గిరిజన అభివృద్ధికై 188 కోట్లు రూపాయలు

నాల్గవ ప్రణాళిక కేటాయించే అవకాశం

కొండజాతుల, ఇతర వెనుకబడిన జాతులయొక్క అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం నాల్గవ ప్రణాళికలో 188 కోట్ల రూపాయలను కేటాయించే అవకాశమున్నదని గిరిజనుల సంక్షేమ సలహాసంఘానికి తెలియజేయబడ్డది.

న్యూఢిల్లీ, జులై 16

ఈ కేంద్ర సలహా సంఘ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ అశోక్‌మెహతా పోయినేడాది మున్నెన్నడూ లేనంతగా సంభవించిన కాటక పరిస్థితులు ఎక్కువగా గిరిజనులపైన గట్టి దెబ్బ తీశాయని చెప్పారు.

"కొండజాతులకు అత్యవసరంగా కావలసిన వాటిలో విద్య, రాకపోకల సౌకర్యాలు, పిట పరపరా మున్నగునవి ఉన్నాయి"

ప్రణాళిక సంఘ సభ్యుడైన శ్రీ తర్లోక్ సింగ్ రానున్న ఐదు సంవత్సరాలకుగాను 188 కోట్ల రూ. లు కేటాయించబడ్డాయని వెల్లడి చేశారు.

ఇందులో 105 కోట్ల రూపాయలు గిరిజన సంక్షేమానికి, 24 కోట్లు విద్యకు, 66 కోట్లు ఆర్థిక అభివృద్ధికి, 15 కోట్లు ఆరోగ్యానికి మున్నగువాటికి వ్యయం చేయాల్సివుంటుంది.

ఢిల్లీలో 31 శాతం బాలలకు వైద్య సౌకర్యాల కొరత

న్యూఢిల్లీ, జులై 16: ఢిల్లీలో 31 శాతం వ్యాధిగ్రస్తులైన బాలలకువైద్యసహాయంలభించడంలేదు. ఢిల్లీ వైద్య కళాశాలకు చెందిన డాక్టర్ పి. మల్‌హోత్రా, లక్నో కళాశాలకు చెందిన డాక్టర్ బి. జి. ప్రసాద్‌లు జరిపిన సర్వేలో ఈ విషయం వెల్లడయింది.

ఢిల్లీలో బాలలకు వచ్చే వ్యాధులలో 50 శాతం ఇలబులు, ఆస్త్మా, దామాషాను ఒక బాలుడు మొదటి సంవత్సరంలో అయిదు సార్లు వ్యాధిగ్రస్తుడవుతున్నాడని, రెండేళ్ల లోపు పిల్లలకు 42 శాతం వరకు మశూచి వ్యాధి సోకుతున్నదని ఈ సర్వేలో వెల్లడయింది.

రాజధానిలో 15 శాతం పిల్లలు ప్రమాదాలు, గాయాలకు గురి అవుతున్నారనికూడా తెలిసింది.

పార్టీ సేవకై లోక్‌సభ సభ్యత్వం రాజీనామా

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. ఆర్. చక్రవర్తి నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 16: పార్టీ నిర్మాణ కార్యకలాపాలకు పూర్తికాలం వినియోగించేందుకుగాను, తనలోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేయడానికి నిశ్చయించినట్లు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. ఆర్. చక్రవర్తి ప్రకటించారు. శ్రీ చక్రవర్తి బీహార్‌లోని ధన్‌బాద్ నియోజకవర్గంనుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. శ్రీ చక్రవర్తి 1962 లో లోక్‌సభకు ఎన్నికయ్యేవరకు, పెక్కు సంవత్సరాలు ఏ. ఐ. సి. సి. కార్యాలయ కార్యదర్శిగా పని చేశారు.

రష్యాచే వందకోట్ల రూబుళ్లు సహాయము

నాల్గవ ప్రణాళికలో అందగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వెల్లడి

మాస్కో, జులై 17:

భారత నాల్గవ ప్రణాళికకు సోవియట్ యూనియన్ 100 కోట్ల రూబుళ్లు సహాయం అందచేయగలదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న మాస్కో నుంచి ఢిల్లీ తిరిగి వెళ్లడానికి ముందు పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

తాను సోవియట్ నాయకులతో చాల ఆసక్తిదాయకమైన, ప్రయోజనకరమైన చర్చలు జరిపానని, అది పూర్తిగా స్నేహపూర్వక వాతావరణంలో జరిగిందని, మారుతున్న నేటి ప్రపంచంలో ఈ విధంగా ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకొనడం చాలా అవసరమని, ఈ చర్చలు చాలా విలువైనవిగా తాను అనుకొన్నానని శ్రీమతి గాంధి అన్నారు.

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధాల సప్లయి గురించి వచ్చిన వార్తలపై ఒక అమెరికన్ విలేకరి అడిగిన ప్రశ్నకు శ్రీమతి గాంధి సమాధానమిస్తూ ఈ ప్రశ్న సోవియట్‌ను అడగడమే మంచిదన్నారు.

నేటి సంక్లిష్ట ప్రపంచంలో రష్యా—భారత సహకారానికి సంబంధించిన ఒక ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ శాంతి, ఒప్పందాలకు అవకాశం కలిగించే అవకాశాలను కనుగొని, వాటిని విస్తరించాలన్న ఉద్దేశంపై భారత విదేశాంగవిధానం అనుసరింపబడుతున్నదని, భారత్ సోవియట్ మైత్రి శాంతికి ఉద్దేశించినదని అన్నారు. ఈ విధంగా ఎంతమందితో మనం స్నేహం చేసుకోగలిగితే అంత ఎక్కువ ఉద్రిక్తతను నడలించి, శాంతి వైపు పురోగమించగలమని ఆమె చెప్పారు. తమ మధ్య వికాశి పాయింకల అంశాలు, వలన వ్యతిరేకత, జాతి వ్యతిరేకతవంటి వాటిపై సమితితో కలసి పనిచేసేవిషయాలు చాలాకలవని ఆమె తెలిపారు

పర్షియన్ సింధుశాఖ వాటాల తగాయిదా

కోపెన్‌హాగన్, జులై 15: ఆరాటి నిర్మాణంలో చిక్కులు ఏర్పడటంవల్ల చమురు నిధిలో లభించే పర్షియన్ సింధుశాఖ తీరావరిపాద్దుల నిర్ణయంలో కువాయిట్, ఇరాన్ మధ్య ఆరేబియాలమధ్య ఒప్పందం కుదరటం ఆలస్యమైందని, ప్రతినిధుల వర్గాలవారు నిన్న ఇక్కడ తెలిపారు.

అమెరికా సుప్రీంకోర్టు జడ్జి నాల్గవ వివాహం

లాస్‌ఏంజిలిస్, జులై 16: అమెరికా సుప్రీంకోర్టు జడ్జి విలియం ఒ. డగ్లస్ తన 67 వ ఏట మూడవభార్యకు గత నెలలో విడాకులు ఇచ్చి, ఇప్పుడు 23 సంవత్సరాల వయస్సుగల సాంఘిక శాస్త్ర విద్యార్థినిని గత రాత్రి వివాహమాడారు. విడాకులు ఇచ్చిన మూడవభార్య వయస్సు 26. ఈమె మొదటివాడు చెందిన 27 సంవత్సరాల వయస్సుగల వ్యవసాయదారుని వివాహమాడింది.

కావలెను

P. W. D., మునిసిపాలిటీ, జిల్లాపరిషత్తు, సంస్థానం, ప్రైవేట్ & ప్రాజెక్టు డిపార్టుమెంట్‌లలో సూపర్‌వైజర్ & డ్రాఫ్ట్స్‌మెన్‌గా పనిచేసినవారికి రు. 150 నుండి రు. 230 వరకు జీతంసంపాదించుటకు శిక్షణ పొందే విమిత్రము (ఆంధ్ర గవర్నమెంటు జరుపు పరీక్షలకు) P.U.C., S.S.L.C., H.S.C. మరియు VII పారం పరీక్షలలో ప్యాస్‌కాక ఫెయిల్‌అయిన అభ్యర్థులు నుండిదరఖాస్తులుకోరబడుచున్నవి. (ప్రిస్క్రిప్షన్, అప్లికేషన్ పారంకుగాను రు. 1-50 M.O. చేయవలెను. గవర్నమెంట్‌స్కాలర్‌షిప్ మరియు పోస్టల్‌పనులు గలవు. (Guarantee of appointment.) General mathematics విద్యార్థులకూడా అర్హులు. 9వేల కోర్సు. ఇంతవరకు అప్లికేషన్‌లు తెప్పించని కొన్నవారు వేరుగావచ్చి చేరవచ్చును. Classes 4-8-66 నుండి (ప్రారంభమగును. K. Naga-Bhushana Rao, B. E., Principal B. C. Engineering College Bellary. Regd. by Govt.

బ్రిటన్‌లో మిశ్రమ ప్రభుత్వం?

లండన్, జులై 17—ద్వితీయ ప్రపంచ యుద్ధ సమయంలోమల్లే ఇప్పుడు కూడా బ్రిటన్‌లో యేర్పడ్డ ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనేటందుకు మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేయడం లేని లాగోగులను 'తెర వెనుక' చర్చించుతున్నట్లు లేబర్‌పార్టీ పార్లమెంటు సభ్యుడొకరు వెల్లడి చేశారు.

వజ్రంకన్నా పదునైనది

కోహినూర్

మెత్తని, శుభ్రమైన క్షౌరమునకు

నేడే కొనండి. కోహినూర్ నీలిరంగు బ్లేడు ఎంతటి బిరుసు గడ్డాన్ని అయినా మెత్తగా క్షౌరం చేయడానికి వీలుగా ప్రత్యేక పద్ధతిని అంచులు తయారుచేయబడినవి.

KOH-I-NOOR

MADE IN INDIA
FINEST IMPORTED STEEL

ప్రస్తుతం దక్షిణ ఇండియాలోనే మాత్రం విక్రయింపబడును

కోహినూర్ వజ్రంకంటే పదునుగల ప్రత్యేకమయినఅంచులుగల నీలిరంగు బ్లేడ్లు

నాగార్జునసాగర్ నిర్మాణం త్వరగాపూర్తిచేసేప్రయత్నాలు

కేంద్రమంత్రి ఫక్రుద్దీన్ వెల్లడి: అఖిలభారత నీటిపారుదల గ్రిడ్ ఏర్పాటుకు సుముఖత

మద్రాసు, జులై 17—నాగార్జునసాగర్‌కు 82 కోట్ల రూ.లు ఖర్చుకాగలదని మొదట్లో అంచనా వేసినప్పటికీ, ఇంతవరకూ 102 కోట్ల రూపాయలు ఖర్చు చేయటం జరిగిందని, ప్రాజెక్టును పూర్తి చేయడానికి ఇంకా అరవై కోట్ల రూపాయలు అవసరమనీ, అత్యధికమైన విద్యుచ్ఛక్తులభ్యతకోసం పాటుపడుతూ త్వరలో ప్రాజెక్టును పూర్తి చెయ్యడానికి ప్రయత్నిస్తున్నామనీ, కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ నిన్న ఇక్కడ చెప్పారు.

పరక్కా బరాజ్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత బ్రహ్మపుత్రానదిని, గంగా నదితో కలిపే పథకాన్ని గురించి పూర్తిగా పరిశీలించబడుతుందనీ, పాకిస్తాన్ భూభాగం నుండా వెళ్లవలసిన అవసరం లేకుండా అస్సాంకు రాష్ట్రాంతర నీటి ప్రయాణ సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకుగాను ఈ పథకాన్ని గురించి తీవ్రంగా ఆలోచించబడుతున్నదని, ఆయన అన్నారు.

పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, దేశంలో పున్న పదీ మరులను అదనపు ఉత్పత్తిని పెంచడానికి, ఆ పని ప్రవహించే పెక్కు రాష్ట్రాలుగాని వినియోగించుకొనుటం రాష్ట్ర లక్ష్యాన్ని ఆర్థిక పరిమితులు దృష్ట్యా సాధ్యం కాకపోవచ్చునని, అలాంటి సందర్భంలో ఆ నీటిని సంబంధించిన పథకాలను కేంద్రం చేపట్టవచ్చునని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

కేరళలో పశ్చిమంగా ప్రవహించే నదులకు సంబంధించిన ప్రాజెక్టులను పరిశీలించేందుకు ఏర్పాటైన సంఘం, అక్కడ ప్రజాస్వామ్య పద్ధతులపై ఏర్పడిన ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాన్ని చెడుకోడగ్గంతగా కొనసాగించలేక పోయిందని మంత్రి అన్నారు.

పత్తర ఫలితాల నిమిత్తం నీటి పారుదల పథకాలకు పాలనా ప్రణాళికలో ప్రాధాన్యమివ్వడం జరుగుతుందని శ్రీ ఫక్రుద్దీన్ వెల్లడించారు.

అఖిలభారత నీటి పారుదల గ్రిడ్‌ను స్థాపించే విషయాన్ని గురించి మాట్లాడుతూ, ప్రతి రాష్ట్రము తన భూభాగంలో ప్రవేశించే నదులను కలపాలనీ, అన్ని రాష్ట్రాలలోని నదులను కేంద్రం ఒకటిగా కలపాలనీ మద్రాసు పారిశ్రామిక మంత్రి చేసిన సూచనతో తాము పూర్తిగ ఏకీభవిస్తున్నామని ఆయన అన్నారు.

:o:

ఆశియా ప్రాచ్య దేశాలలో ప్రచారం

కొత్త ట్రాన్సుమీటర్‌లకై కృషి

జబహదూర్ ప్రకటన

మద్రాసు, జులై 16: మధ్యప్రాచ్య టూర్పు ఆఫ్రికా, ఆస్ట్రేయాశియా, టూర్పు ఆశియా దేశాలలో ప్రచారం నిమిత్తం భారత ప్రభుత్వం మరికొన్ని 200, 250 కిలోవాట్‌ల ట్రాన్స్‌మిటర్‌లను సంపాదించనున్నట్లు కేంద్ర సమాచార శాఖామంత్రి శ్రీ రాజబహదూర్ నేడిక్కడ చెప్పారు. పోతే ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న నెయ్యి కిలోవాట్‌ల ట్రాన్స్‌మిటర్ 1968 దాకా రాకపోవ్వవనికూడా శ్రీ రాజబహదూర్ నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ చెప్పారు.

దేశంలోని ప్రసారాలను మెరుగు చేయటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గురించి ప్రశ్నించగా "వెంటనే ఒక ఆరు నూరు కిలోవాట్‌ల ట్రాన్స్‌మిటర్‌లను సంపాదించ యత్నిస్తున్నాము" అని మంత్రి చెప్పారు.

విదేశాలలో తమ దేశాలగురించి వరియైన అవగాహనను ఏర్పరచేటందుకు అభివృద్ధి పొందుతున్న కొత్త దేశాలు తమ వార్తా సంస్థను ఒక దానిని ఏర్పాటు చేసుకోడం జరగుతుందని శ్రీ రాజబహదూర్ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

విదేశీ వార్తాసంస్థల వారు భారత దేశంలోని పరిస్థితులను సరిగ్గా వార్తల ద్వారా పంపడం చేయాలని ఆయన ఆ విలేకరులకు మరోసారి గట్టిగా విజ్ఞప్తి చేశారు.

పోతే విదేశాలలో ఏర్పడ్డ అవరతవక అపార్థాలను ఎలా సరిదిద్దాలి అనుకుంటున్నారు? అన్న ప్రశ్నకు శ్రీ రాజబహదూర్ యాలోపాన్ని దవుత్య అధికారుల స్థాయిలోను, వార్తాప్రసార సంస్థల స్థాయిలోను కూడా ఎదుర్కొనునున్నట్లు చెప్పారు. పి. టి. ఐ., యు. ఎన్. ఐ. వార్తా సంస్థలను విస్తరించ చేయాలన్న అవసరాన్ని ఆయన పేర్కొన్నారు.

జావాదీవులలో కరువు

జకార్తా, జులై 16: జావాను తూర్పున పున్న లెస్సర్‌సుండా దీవులలో కరువు వల్ల కొన్ని వందలమంది మరణించినట్లు ఆరోగ్య శాఖ అధికారులు ధృవపరచారు. దీర్ఘకాలం దుర్భిక్షం తర్వాత ఈ కరువు ఏర్పడి గత ఆరు నెలల్లో సుమారు 3000 మంది మరణించినట్లు తెలుస్తున్నది. ఈ దీవులలో పశువులు, మశూచి వ్యాధులు కూడా విజృంభించినట్లు. జకార్తా నగరానికి తూర్పున వెయ్యి మైళ్ల దూరంలోవున్న ఈ దీవులలో 40 లక్షలమంది జనులు నివసిస్తున్నారు.

71

మీ ధనము
పరిపూర్ణత గల అనుభవనీయమైన,
డెబ్బది సంవత్సరములకు
మించి వ్యవహరించబడుచున్న
సంస్థలో వున్నది.

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో
వున్నప్పుడు

PR—PNB—6531 Tel.

Printed and Published for Nageswara Rao Estates (Private Ltd. by S Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada 3. Editor S. Sambhu Prasad. Phone: Vijayawada 2667, 2660.